# ఆ మూడు సినిమాల విషయంలో నేను పెద్ద తప్పు చేశాను



08

TGTEL/26/A2635

వాస్తవాలు పలుకు DD9 వార్త

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సంపుటి: 01 | సంచిక: 47 | 29-06-2026 సోమవారం | పేజీలు: 08 | వెల: 3/-




# పేదల ఇళ్లను కూల్చితే ప్రభుత్వాన్నే కూల్చేస్తారు

- బోయిన్‌పల్లి అస్మత్‌పేటలో హైడ్రా కూల్చివేతలకు నిరసనగా ధర్నా
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఈటల హామీ
- భూమి యాజమాన్యంపై ముందుగా రెవెన్యూ శాఖ స్పష్టత ఇవ్వాలని డిమాండ్
- అక్రమ లేఅవుట్లు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచన
- బ్రోకర్లు, అధికారులపై కేసులు పెట్టకుండా పేదలపై చర్యలు ఎందుకని ప్రశ్న
- శనివారాలు, సెలవు రోజుల్లో కూల్చివేతలు చేయడం దుర్మార్గమని విమర్శ
- ఇళ్లు కొనుగోలు చేసిన నిజమైన పేదలను గుర్తించి రక్షించాలని డిమాండ్
- హైడ్రా భూకబ్జాదారులపై కాకుండా పేదలపై ప్రతాపం చూపుతోందని ఆరోపణ
- శాశ్వత హక్కు పత్రాలు ఇచ్చి పేదలకు భరోసా కల్పించాలని విజ్ఞప్తి
- పేదలకు అన్యాయం చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరిక



**హైదరాబాద్, (డిడి9 వార్త):**

బోయిన్‌పల్లి డివిజన్‌లోని అస్మత్‌పేటలో హైడ్రా చేపట్టిన కూల్చివేతలకు నిరసనగా తాను ధర్నా నిర్వహించినట్లు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. బాధిత కుటుంబాలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నానని, వారికి పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. అస్మత్‌పేట గ్రామంలోని సర్వే నంబర్ 1 భూమిపై వివాదం నెలకొన్న నేపథ్యంలో ముందుగా మిగతా 2లో..



## ఆ సినిమా టైటిల్ కు అర్థం ఏమిటో పవన్ కల్యాణ్ ను అడగండి

- 'ఇడుపు కాయితం' టైటిల్‌పై రాజుకున్న వివాదం
- అర్థం తెలియాలంటే పవన్‌ను అడగాలన్న కవిత
- తెలంగాణ యాసను రేవంత్ రెడ్డి కాపాడటం లేదని విమర్శ
- ఉప్పల్‌లో జూలై 2న భూపోరాటానికి పిలుపు
- తెలంగాణ అస్తిత్వంపై దాడి జరుగుతోందని ఆవేదన

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత మరోసారి తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ఇడుపు కాయితం' అనే సినిమా టైటిల్‌పై జరుగుతున్న ప్రచారాన్ని ప్రస్తావిస్తూ, ఆ పదానికి అసలైన అర్థం తెలియాలంటే ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను అడగాలని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఉప్పల్‌లో తన పార్టీ జెండాను ఆవిష్కరించిన సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

ప్రియదర్శి, నాగదుర్గ ప్రధాన పాత్రల్లో తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'ఇడుపు కాయితం' సినిమా టైటిల్‌పై సోషల్ మీడియాలో కొద్ది రోజులుగా తీవ్ర దుమారం రేగుతోంది. ముఖ్యంగా కొందరు ఆంధ్ర నెటిజన్లు మిగతా 2లో..

# బీఆర్ఎస్‌కు గతమే కానీ భవిష్యత్తు లేదు..

- కేసీఆర్ కుటుంబంపై సీఎం తీవ్ర విమర్శలు
- బీఆర్ఎస్ పాలనపై నిప్పులు చెరిగిన రేవంత్
- పేదల కోసం ఇందిరమ్మ ఇళ్లే మా లక్ష్యం
- రైతులకు రూ.1.56 లక్షల కోట్ల సాయం
- 30 నెలల్లో 70 వేల ఉద్యోగాల భర్తీ
- కులగణనతో దేశానికి తెలంగాణ దారి
- కోమటిరెడ్డి త్యాగాన్ని కొనియాడిన సీఎం
- ఎట్టి పరిస్థితుల్లోనూ మూసీ ప్రక్షాళన
- కాళేశ్వరం వైఫల్యంపై బీఆర్ఎస్‌కు సవాల్
- ఎస్ఎల్‌బీసీ, డిండి పూర్తి చేస్తామని హామీ



**హైదరాబాద్, (డిడి9 వార్త):**

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు వేలాది మంది ఉద్యమకారులు, విద్యార్థులు, యువకులు ప్రాణత్యాగాలు చేస్తే, ఆ ఉద్యమ ఫలితాన్ని మాత్రం కేసీఆర్ కుటుంబం అనుభవించిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని దోచుకున్న ఆ కుటుంబాన్ని తెలంగాణ ప్రజలు శాశ్వతంగా తిరస్కరించారని, వారికి మళ్లీ అధికారం కట్టబెట్టే పరిస్థితి లేదన్నారు. నల్గొండ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం నాగార్జున కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు.

గ్రామాల్లో పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతుంటే బీఆర్ఎస్ నాయకులకు కడుపుమంటగా ఉందన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి ఫామ్‌హౌస్‌లు నిర్మించుకున్నారే తప్ప పేదల ఇళ్ల గురించి మిగతా 2లో..

## యాదగిరిగుట్టలో భక్తుల రద్దీ..

- ఆదివారం సెలవు కావడంతో పోటెత్తిన భక్తులు
- శ్రీలక్ష్మీనరసింహస్వామి దర్శనానికి భారీ క్యూలైన్లు
- ఉచిత దర్శనానికి దాదాపు రెండు గంటల వేచి ఉండాల్సిన పరిస్థితి
- ప్రత్యేక దర్శనానికి గంట సమయం పడుతోందని ఆలయ వర్గాలు
- ఆర్జిత సేవలు, నిత్యపూజల్లో భక్తుల అధిక భాగస్వామ్యం
- నిత్య కల్యాణంలో పాల్గొని మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు
- లడ్డూ ప్రసాదం కౌంటర్ల వద్ద కూడా రద్దీ
- సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో ప్రత్యేక పూజలు
- పుష్కరిణి, కల్యాణకట్ట, పార్కింగ్ ప్రాంతాల్లో సందడి
- భక్తుల రాకతో యాదాద్రి క్షేత్రంలో ఆధ్యాత్మిక శోభ

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

యాదగిరిగుట్టలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ భారీగా కనిపించింది. సెలవు రోజు కావడంతో తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. తెల్లవారు జాము నుంచే స్వామివారి దర్శనం కోసం ఆలయానికి చేరుకున్న భక్తులతో క్షేత్రం ఆధ్యాత్మిక వాతావరణంలో కళకళలాడింది. భక్తుల రద్దీ కారణంగా ఆలయంలోని క్యూలైన్లు పూర్తిగా నిండిపోయాయి. ఉచిత ప్రవేశ దర్శనం కోసం వచ్చిన భక్తులు దాదాపు రెండు గంటల పాటు వేచి ఉండాల్సి వస్తుండగా, ప్రత్యేక ప్రవేశ మిగతా 2లో..



# 2028లో మళ్లీ కేసీఆరే సీఎం..

- వికారాబాద్ బీఆర్ఎస్ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు
- హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపణ
- కేసీఆర్ హయాంలోనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని వ్యాఖ్య
- పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును కాంగ్రెస్ పక్కన పెట్టిందని ఆరోపణ
- దామగుండం భూములను కేంద్రానికి అప్పగించారని విమర్శ
- బీఆర్ఎస్ శ్రేణులు సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని పిలుపు



**హైదరాబాద్, (డిడి9 వార్త):**

వికారాబాద్ నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 2028లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చి కేసీఆరే ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు.

జ్వరం ఉన్నప్పటికీ వికారాబాద్ ప్రజలను కలిసేందుకు వచ్చానని కేటీఆర్ తెలిపారు. వికారాబాద్ గాలి, నీరు, ప్రకృతి ఔషధాల వంటివని, ఇది రాష్ట్రంలో అద్భుతమైన పర్యాటక ప్రాంతమని మిగతా 2లో..

# బీజేపీ పరాయి పార్టీ కాదు.. తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్న పార్టీ

- తెలంగాణలో 9 కొత్త బీజేపీ జిల్లా కార్యాలయాల ప్రారంభం
- కార్యకర్తలకు హృదయపూర్వక అభినందనలు తెలిపిన జాతీయ అధ్యక్షుడు
- పార్టీ కార్యాలయాలు ప్రజాసేవకు అంకితమైన సంకల్ప కేంద్రాలని వ్యాఖ్య
- 'దేశమే మొదట.. పార్టీ తర్వాత.. స్వార్థం చివర' సిద్ధాంతంతో పనిచేయాలని పిలుపు
- సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచన
- ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపు
- 1984లో బీజేపీకి అండగా నిలిచిన ఘనత తెలంగాణదేనని వ్యాఖ్య
- తెలంగాణతో బీజేపీకి చారిత్రక అనుబంధం ఉందని వెల్లడి
- పార్టీని గ్రామస్థాయి వరకు బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచన
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా సేవ చేయాలని పిలుపు

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

తెలంగాణలోని తొమ్మిది జిల్లాల్లో నూతనంగా నిర్మించిన బీజేపీ జిల్లా కార్యాలయాల ప్రారంభోత్సవం సందర్భంగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. *బీజేపీ పరాయి పార్టీ కాదని, తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్న పార్టీ అని* ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల ఆశీర్వాదాలతోనే బీజేపీ తెలంగాణలో బలపడిందని అన్నారు.

కొత్తగా ప్రారంభమైన పార్టీ కార్యాలయాలు కేవలం భవనాలు మాత్రమే కాదని, ప్రజాసేవకు అంకితమైన సంకల్ప కేంద్రాలని నితిన్ నబీన్ చెప్పారు. పార్టీ కార్యకర్తలు ప్రజలకు మరింత చేరువై వారి సమస్యల పరిష్కారానికి కృషి మిగతా 2లో..



# కాలువల్లో లారీల కొద్దీ సోఫాలు, పరుపులు..రంగంలోకి 'హైడ్రా'!

- నగరంలోని మురుగు, వరద కాలువల్లో భారీగా పేరుకుపోయిన వ్యర్థాలు
- పూడికతో పాటు ప్లాస్టిక్, కేబుల్ వైర్లు, పాత ఫర్నిచర్ వెలికితీత
- వర్షపు నీటి ప్రవాహానికి అడ్డు పడుతున్న చెత్తపై ప్రత్యేక దృష్టి
- డీఆర్ఎఫ్, మెట్ బృందాలతో 24 గంటలూ శుభ్రత పనులు
- ఆఘాపురా నాలాలో ఆరు రోజులుగా కొనసాగుతున్న క్లీనింగ్ డ్రైవ్
- ఇప్పటివరకు 13 టిప్పర్ల చెత్త తొలగించినట్లు హైడ్రా వెల్లడి
- మియాపూర్, చందానగర్, లింగంపల్లి ప్రాంతాల్లోనూ విస్తృత చర్యలు
- కృష్ణానగర్‌లో వరద ముప్పు తగ్గించేందుకు బాక్స్ డ్రైన్ల శుభ్రపరిచే పనులు
- జీహెచ్ఎంసీ, ఇతర శాఖల సమన్వయంతో కొనసాగుతున్న ఆపరేషన్
- కాలువల్లో చెత్త వేయొద్దని ప్రజలకు హైడ్రా అధికారుల విజ్ఞప్తి



**హైదరాబాద్, (డిడి9 వార్త):**

హైదరాబాద్ నగరంలో వరదల నివారణకు హైడ్రా అధికారులు మురుగు, వరద కాలువల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. నగరవ్యాప్తంగా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్), మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ (మెట్) బృందాలు 24 గంటలూ పనిచేస్తూ కాలువల్లో పేరుకుపోయిన పూడిక, మిగతా 2లో..

# ఆ సినిమా టైటిల్ కు అర్థం ఏమిటో పవన్ కల్యాణ్ ను అడగండి

మొదటిపేజీ తరువాయి



తెలంగాణ యాసను, ఈ పదాన్ని కించపరిచేలా ట్రోల్ చేస్తుండటం వివాదానికి దారి తీసింది. ఈ నేపథ్యంలో కవిత స్పందిస్తూ, తెలంగాణ భాష, అస్తిత్వంపై దాడి జరుగుతున్నా కాంగ్రెస్, బీజేపీ, చివరికి సొంత పార్టీ బీఆర్ఎస్ కూడా మౌనంగా ఉండటాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.

"రాష్ట్రంలో మరోసారి ఉద్యమకాలం నాటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. అప్పుడు మనల్ని, మన భాషను ఎలా అయితే అవాకులు చెవాకులు పేలారో, ఇప్పుడు మళ్లీ అదే తరహా ప్రయత్నాలు జరుగుతున్నాయి. మనమందరం ఈ విషయాన్ని గమనించుకోవాలి. నిన్నగాక మొన్న 'ఇడుపు కాయితం' అనే పేరుతో ఒక సినిమా వచ్చింది. ఈ పేరు అర్థం కావడం లేదంటూ కొందరు దానిపై ట్రోలింగ్ చేస్తున్నారు. తెలంగాణ యాసను అవమానించడమే దీని వెనుక ఉన్న ఉద్దేశం. నేను ఒకటే సూటిగా అడుగుతున్నా... 'ఇడుపు కాయితం' అంటే అర్థం తెలియక పోతే, వెళ్లి సినిమా నటుడు పవన్ కళ్యాణ్‌ను అడగండి. ఆయనకు ఆ పదం అర్థం బాగా తెలుసు, కచ్చితంగా వివరిస్తారు.

మా భాషను, యాసను అవహేళన చేసినందుకే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం. ఇంకోసారి ఇటువంటి వెకిలి ప్రయత్నాలు చేయకండి. ఒకరి భాషను ఒకరం, ఒకరి సంస్కృతిని ఒకరం గౌరవించుకుందాం. అందరం కలిసే ఉందాం. కానీ, తెలంగాణను అవమానిస్తాం, మా భాషను కించపరుస్తాం అంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. ఈరోజు తెలంగాణ భాషను ఇంతగా కించపరుస్తున్నా కాంగ్రెస్ పార్టీ నోరు మెదపదు. ఎందుకంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ ఉద్యమంతో ఎలాంటి సంబంధం లేదు. ఇక బీజేపీ సంగతి సరేసరి. దేశంలోని సమస్యలు తప్ప, తెలంగాణ గురించి వారికి పట్టదు. బీఆర్ఎస్ పార్టీ కూడా మాట్లాడదు. ఎందుకంటే, అందులో ఓ గుంటనక్క ఉంది. ఆయన వ్యాపారాలన్నీ ఇప్పటికీ ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారితోనే ముడిపడి ఉన్నాయి" అని ఆరోపించారు.

# 2028లో మళ్లీ కేసీఆరే సీఎం..

మొదటిపేజీ తరువాయి



కొనియాడారు. వికారాబాద్ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఎంతో కృషి చేశారని, అలాంటి నాయకుడిని ప్రజలు కోల్పోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ అప్పులు చేసి వెళ్లారని ప్రచారం చేస్తోందని, కానీ పార్లమెంట్‌లో వెల్లడైన లెక్కల ప్రకారం కేసీఆర్ పాలనలో రాష్ట్ర అప్పులు రూ.2.80 లక్షల కోట్ల మేర మాత్రమే పెరిగాయని చెప్పారు. ఆ అప్పులతోనే మెడికల్ కాలేజీలు, గురుకులాలు, సాగునీటి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు.

కేసీఆర్ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రుణమాఫీ వంటి పథకాలు సకాలంలో అందేవని, ఇప్పుడు రైతులు ఎరువులు, విద్యుత్ కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. రైతుబంధు కొనసాగిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు ఆ పథకాన్ని నిలిపివేసిందని విమర్శించారు.

వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారంలోకి వచ్చారని, ఇప్పుడు ప్రజలు వారి వైఫల్యాలను గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు.

దామగుండంలో నేవీ రాడార్ కోసం 2,900 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి అప్పగించిందని కేటీఆర్ ఆరోపించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 12 లక్షల చెట్లు నరుకుతారని ఆ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వలేదని చెప్పారు. అలాగే మూసీ అభివృద్ధి పేరుతో కూడా చెట్లను నరుకుతున్నారని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీస్తున్నాయని ఆరోపించారు.


పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం 90 శాతం వరకు పూర్తి చేసిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్దేశపూర్వకంగా ఆ ప్రాజెక్టును పక్కన పెట్టిందని అన్నారు. ఆ ప్రాజెక్టు పూర్తయితే కేసీఆర్‌కు పేరు వస్తుందనే కారణంతోనే పనులు నిలిపివేశారని ఆరోపించారు. శాసనసభ స్పీకర్ వ్యవహారశైలిపైనా కేటీఆర్ విమర్శలు చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవడం లేదని, రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నవారు తటస్థంగా వ్యవహరించాలని సూచించారు. పోలీసులు విధులు నిర్వర్తించాలే తప్ప అధికార పార్టీ కోసం అతిగా వ్యవహరించవద్దని హెచ్చరించారు. వికారాబాద్ నియోజకవర్గంలోని ప్రతి పోలింగ్ బూత్‌లో పార్టీ కమిటీలను బలోపేతం చేయాలని, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. గులాబీ జెండాను మళ్లీ ఎగురవేసి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణను అభివృద్ధి బాటలో నడిపిద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# పల్స్ పోలియో విజయవంతం

- **హెల్త్ సూపర్వైజర్ జెస్సి కుమారి**

**ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం (డి డి 9 వార్త) జూన్ 28**

తలమడుగు మండలం జరీ గ్రామంలో సర్పంచ్ మేస్త్రం రూప తో కలిసి ఘనంగా ప్రారంభించినట్లు హెల్త్ సూపర్వైజర్ జెసి కుమార్ తెలిపారు ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజం నిర్మాణం జరుగుతుందని వారు తెలిపారు సర్పంచ్ మేస్రం రూప మాట్లాడుతూ పోలియో చుక్కలు వేయించుకోవడానికి వచ్చిన పిల్లలకు తల్లిదండ్రులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆమె తెలిపారు పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అధికారులకు ప్రజాప్రతినిధులకు తల్లిదండ్రులకు గ్రామస్తులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ANM సునీత. అంగన్వాడి టీచర్లు అనసూయ. ఆశ వర్కర్లు ఇస్తారి బాయ్ అనిత గ్రామస్తులు మరియు యువకులు పాల్గొన్నారు



# పేదల ఇళ్లను కూల్చితే ప్రభుత్వాన్నే కూల్చేస్తారు

మొదటిపేజీ తరువాయి

అది ప్రభుత్వ భూమా, ప్రైవేట్ భూమా, లేక పురావస్తు శాఖకు చెందినదా అనే అంశాన్ని రెవెన్యూ శాఖ స్పష్టంగా తేల్చాలని ఈటల డిమాండ్ చేశారు. భూమి యాజమాన్యంపై స్పష్టత లేకుండానే ఇళ్లను కూల్చివేయడం సరైన విధానం కాదన్నారు.

హైడ్రా ఏర్పాటైనప్పుడు చెరువులు, మురుగు కాలువలు, వరద కాలువలను పరిరక్షిస్తుందని, ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి కాపాడుతుందని ప్రజలు భావించారని అన్నారు. అయితే తక్కువ కాలంలోనే హైడ్రా తన అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని ఆరోపించారు. పేదలు కన్నీళ్లు పెడుతున్నా, వేడుకుంటున్నా కనికరం లేకుండా వారి ఇళ్లను కూల్చివేస్తోందని విమర్శించారు.

ప్రభుత్వ భూమి అయితే దానిని లేఅవుట్ చేసిన వారు ఎవరు, విక్రయించిన బ్రోకర్లు ఎవరు, వారికి సహకరించిన అధికారులు, రాజకీయ నాయకులు ఎవరో గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈటల డిమాండ్ చేశారు. వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపే ధైర్యం ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు.

భూకబ్జాదారులు, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకుండా పేదలపై మాత్రమే ప్రతాపం చూపుతున్నారని హైడ్రాపై ఆయన విమర్శలు గుప్పించారు. కోర్టులు పనిచేయని శనివారాలు, సెలవు రోజుల్లో సాయంత్రం వేళ కూల్చివేతలు చేపట్టడం ద్వారా బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయించే అవకాశాన్ని కూడా దూరం చేస్తున్నారని ఆరోపించారు.

ఇక్కడ నివసిస్తున్న వారి కులం పేదరికం, వారి మతం కష్టపడి పనిచేసి కుటుంబాలను పోషించుకోవడమేనని ఈటల అన్నారు. ఎన్నో ఏళ్ల కష్టార్జితంతో చిన్న స్థలం కొనుగోలు చేసి ఇళ్లు నిర్మించుకున్న పేదలపై ప్రభుత్వం అమానుషంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వానికి నిజంగా మానవత్వం ఉంటే భూములను అక్రమంగా విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలని, పేదలను బలిపశువులుగా మార్చవద్దని సూచించారు. ఇక్కడ నివసిస్తున్న వారిలో చాలామంది ఇంటి పన్నులు కూడా చెల్లిస్తున్నారని గుర్తుచేశారు. గతంలో తీసుకొచ్చిన జీవో నంబర్ 58, 59 ప్రకారం అనేక నిర్మాణాలను క్రమబద్ధీకరించారని, అప్పటి అధికారులు ఏమి చేశారో ఇప్పుడు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిజమైన పేదలను గుర్తించి విచారణ నిర్వహించి శాశ్వత హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు.

అక్రమాలకు పాల్పడిన బ్రోకర్ల నుంచి డబ్బులు వసూలు చేసి, భూకబ్జాదారులను తొలగించి అదే భూమిలో పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఈటల సూచించారు. పేదల ఇళ్లను కూల్చడం కొనసాగిస్తే ప్రజలు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని బస్తీల్లో నివసించే పేదలంతా అస్మత్‌పేట బాధితులకు అండగా నిలుస్తారని ఆయన పేర్కొన్నారు.



# బీఆర్ఎస్‌కు గతమే కానీ భవిష్యత్తు లేదు..

మొదటిపేజీ తరువాయి

ఆలోచించలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో ఏటా రూ.16 వేల కోట్లతో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, గత 30 నెలల్లో రైతుల ఖాతాల్లో రూ.1.56 లక్షల కోట్లను జమ చేశామని తెలిపారు. యూరియా సరఫరాలో కేంద్రం సహకరించకపోయినా రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు.

కేవలం 30 నెలల్లోనే 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి చరిత్ర సృష్టించామని, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో చేపట్టిన కులగణన ప్రభావంతోనే కేంద్రం కూడా జనగణనతో పాటు కులగణన నిర్వహిస్తామని ప్రకటించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో నల్గొండ జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. తొలి దశ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ మంత్రి పదవిని త్యాగం చేశారని, మలిదశ ఉద్యమంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రి పదవిని వదులుకుని ఉద్యమంలో పాల్గొన్నారని కొనియాడారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను బీఆర్ఎస్ నాయకులు తమ ఖాతాలో వేసుకున్నారని ఆరోపించారు. పెట్రోల్ పోసుకుని ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి వంటి అమరవీరులను రాష్ట్రం ఎప్పటికీ మరచిపోదన్నారు.

మూసీ నది కాలుష్యం నల్గొండ ప్రజలకు శాపంగా మారిందని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. దీనిని కూడా కొందరు రాజకీయ నాయకులు వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా మూసీ ప్రక్షాళనను పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఫామ్‌హౌస్‌లో ప్రత్యేక యంత్రాలు ఏర్పాటు చేసి ప్రజల ఫోన్ సంభాషణలను కూడా విన్నారని బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు నిజాలు మాట్లాడే అలవాటు లేదని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై ఎప్పుడైనా బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కుంగిపోయిందని ఆరోపించిన సీఎం, వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ప్రారంభమైన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లపాటు పట్టించుకోలేదన్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని హామీ ఇచ్చారు.

# బీజేపీ పరాయి పార్టీ కాదు.. తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్న పార్టీ

మొదటిపేజీ తరువాయి

చేయాలని సూచించారు. ఈ కార్యాలయాలు ప్రజలతో పార్టీకి అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు.

'దేశమే మొదట.. పార్టీ తర్వాత.. స్వార్థం చివర' అనే సిద్ధాంతంతో ప్రతి కార్యకర్త పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వాలని, అదే బీజేపీ సిద్ధాంతమని పేర్కొన్నారు.

నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని నితిన్ నబీన్ సూచించారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే కృషిలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని కోరారు.

1984 లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బీజేపీకి కేవలం రెండు ఎంపీ స్థానాలు మాత్రమే వచ్చిన సమయంలో అందులో ఒక స్థానాన్ని గెలిపించి పార్టీకి అండగా నిలిచిన ఘనత తెలంగాణ ప్రజలదేనని ఆయన గుర్తుచేశారు. ఆ చారిత్రక అనుబంధం వల్లే బీజేపీకి తెలంగాణతో ప్రత్యేక బంధం ఏర్పడిందని అన్నారు.

తెలంగాణ ప్రజలు ఎప్పటికప్పుడు బీజేపీకి అండగా నిలుస్తున్నారని, అందువల్ల ఈ పార్టీ రాష్ట్రానికి ఎప్పుడూ పరాయి కాదని నితిన్ నబీన్ స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు.

రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రతి గ్రామం, ప్రతి బూత్ స్థాయికి పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కొత్త సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసి పార్టీని మరింత విస్తరించాలని సూచించారు.

కొత్తగా ప్రారంభమైన జిల్లా కార్యాలయాలను ప్రజల సమస్యల పరిష్కారానికి ఉపయోగపడే కేంద్రాలుగా తీర్చిదిద్దాలని నితిన్ నబీన్ అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా సేవాభావంతో పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. బీజేపీ సంస్థాగతంగా మరింత బలోపేతం కావడంలో ఈ కార్యాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజలతో నిత్యం మమేకమవుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# యాదగిరిగుట్టలో భక్తుల రద్దీ..

మొదటిపేజీ తరువాయి

దర్శనానికి సుమారు గంట సమయం పడుతోందని ఆలయ అధికారులు తెలిపారు. భక్తుల రద్దీకి అనుగుణంగా దర్శన ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. స్వామివారి ఆర్జిత సేవలు, నిత్యపూజల్లో కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక అర్చనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. నిత్య కల్యాణ సేవలో పాల్గొనేందుకు కూడా భక్తులు ఆసక్తి చూపించారు.

ఆలయంలోని లడ్డూ ప్రసాదం కౌంటర్లు, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండకింద ఉన్న కల్యాణకట్ట, పుష్కరిణి ప్రాంతాల్లో రోజంతా భక్తుల రద్దీ కొనసాగింది. వాహనాల పార్కింగ్ ప్రాంతాలు కూడా వాహనాలతో నిండిపోయాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తాగునీరు, క్యూ లైన్ల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. స్వామివారి దర్శనం అనంతరం భక్తులు లడ్డూ ప్రసాదం స్వీకరించి, ఆలయ పరిసరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి తిరుగు ప్రయాణమయ్యారు.




# కాలువల్లో లారీల కొద్దీ సోఫాలు, పరుపులు..రంగంలోకి 'హైడ్రా'!

మొదటిపేజీ తరువాయి

ప్లాస్టిక్ వ్యర్థాలు, కేబుల్ వైర్లు, పాత పరుపులు, దిండ్లు, సోఫాలు, కుర్చీలు తదితర చెత్తను తొలగిస్తున్నట్లు హైడ్రా అధికారులు తెలిపారు. ఈ చెత్త వల్ల వర్షపు నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి కాలనీలు, రహదారులు మునిగిపోతున్నాయని పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ), ఇతర మున్సిపల్ సంస్థలు, ఇరిగేషన్, పోలీసు శాఖల సమన్వయంతో ఈ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మెహిదీపట్నం, మల్లేపల్లి, విజయనగర్ కాలనీ మీదుగా మూసీలో కలిసే ఆఘాపురా నాలాలో భారీగా చెత్త పేరుకుపోవడంతో ఆరు రోజులుగా ప్రత్యేకంగా శుభ్రత పనులు చేపట్టామని వెల్లడించారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో కాలువ ప్రహరీని తొలగించి జేసీబీల సహాయంతో ఇప్పటివరకు 13 టిప్పర్ల చెత్తను బయటకు తీసినట్లు తెలిపారు. మరో రెండు రోజుల్లో పనులు పూర్తయ్యే అవకాశం ఉందన్నారు.

మియాపూర్-పటాన్‌చెరు మార్గంలోని బాక్స్ డ్రైన్‌లో కేబుల్ వైర్లు భారీగా పేరుకుపోవడంతో వాటిని తొలగిస్తున్నట్లు తెలిపారు. అలాగే చందానగర్, లింగంపల్లి ఆర్‌యూబీ వద్ద బాక్స్ డ్రైన్‌లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించగా రెండు ట్రక్కుల చెత్త బయటకు వచ్చినట్లు వెల్లడించారు. జూబ్లీహిల్స్ నుంచి వచ్చే వరద నీరు కృష్ణానగర్‌ను ముంచెత్తడానికి ప్రధాన కారణం బాక్స్ డ్రైన్‌లో పేరుకుపోయిన పూడికేనని అధికారులు తెలిపారు. స్లాబులు తొలగించి జీహెచ్ఎంసీతో కలిసి భారీ స్థాయిలో పూడికను తొలగించినట్లు చెప్పారు.

మురుగు, వరద కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని హైడ్రా అధికారులు విజ్ఞప్తి చేశారు. కాలువలు పరిశుభ్రంగా ఉంటేనే వర్షాకాలంలో నగరంలో నీటి నిల్వలు, వరద సమస్యలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.









# వర్తమన్నూర్ గ్రామాల్లో కప్పతల్లి ఆటలు... దేవతలకు జలాభిషేకాలు..!

- **వర్షా ల కోసం గ్రామస్తుల విశ్వాసం తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయం**

**ఆదిలాబాద్ జిల్లాబ్యూరో : డిడి 9 వార్త న్యూస్**

వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని, గ్రామంలో సుభిక్షం నెలకొనాలని ఆకాంక్షిస్తూ ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని వర్తమన్నూర్ గ్రామాల్లో ఆదివారం గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా కప్పతల్లి ఆటలు నిర్వహించి గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు, జలాభిషేకాలు చేశారు. ప్రకృతితో మమేకమైన ఈ ఆచారం గ్రామీణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తూ నేటికీ విశ్వాసంతో కొనసాగుతోంది. ఉదయం నుంచే మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కప్పతల్లిని అలంకరించి గ్రామ వీధుల్లో ఊరేగించారు. "వానదేవా... కరుణించు", "పంటలు పండేలా వర్షాలు కురిపించు" అంటూ భక్తిగీతాలు పాడుతూ గ్రామమంతా తిరిగారు. ప్రతి ఇంటి ముందు గ్రామస్తులు నీళ్లు పోసి కప్పతల్లికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉన్న వర్తమన్నూర్ గ్రామాల్లో ఇటీవల తగినంత వర్షపాతం లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పొలాల్లో విత్తనాలు వేసిన రైతులు సకాలంలో వర్షాలు కురవాలని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో మంచి వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండాలని, చెరువులు, కుంటలు నిండాలని, భూగర్భ జలాలు పెరగాలని, పశువులకు తాగునీటి కొరత లేకుండా ఉండాలని గ్రామస్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గ్రామ దేవతల ఆలయాల్లో పాలు, నీటితో జలాభిషేకాలు చేసి, కొబ్బరికాయలు కొట్టి, నైవేద్యాలు సమర్పించారు. గ్రామంలో శాంతి, సుభిక్షం నెలకొని ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలోని పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని సంప్రదాయాన్ని నిలబెట్టారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, కప్పతల్లి ఆటలు నిర్వహిస్తే వర్ష దేవుడు ప్రసన్నమై సమృద్ధిగా వర్షాలు కురుస్తాయనే నమ్మకం పూర్వకాలం నుంచి కొనసాగుతోందని తెలిపారు. శాస్త్రీయంగా దీనికి ఆధారాలు లేకపోయినా, ప్రకృతిని ఆరాధించే గ్రామీణ జీవన విధానంలో



ఈ సంప్రదాయానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రకృతిపై ప్రేమను, సమాజంలో ఐక్యతను పెంపొందించే ఇలాంటి ఆచారాలు గ్రామీణ సంస్కృతి గొప్పతనాన్ని చాటుతున్నాయని పేర్కొన్నారు.ఆధునిక కాలంలోనూ పూర్వీకుల సంప్రదాయాలను మరువకుండా యువతరం సైతం ఈ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. వర్షాలు కురిసి రైతుల కష్టాలు తీరాలని, పంటలు సమృద్ధిగా పండాలని గ్రామస్థులంతా ఏకస్వరంతో ప్రార్థించారు.వ్యవసాయంపై ఆధారపడిన గ్రామీణ జీవితంలో కప్పతల్లి ఆటలు కేవలం ఒక ఆచారం మాత్రమే కాదు ప్రకృతిపై ఉన్న విశ్వాసానికి, రైతు ఆశలకు, గ్రామీణ సంస్కృతికి ప్రతిబింబంగా నిలిచే జీవంతమైన సంప్రదాయం. ఈ కార్యక్రమంలో పెద్ద కాపు భాస్కర్ రెడ్డి ,కొంతం శ్రీనివాస్, తుక్కారెడ్డి రాజేందర్ రెడ్డి ,కొంతం ప్రశాంత్ రాజేశ్వర్, శంకర్, గంగయ్య, మహేష్, పోతారెడ్డి, రమేష్,సురేష్,నర్సింగ్ రెడ్డి, నారాయణ, ఉదయ్, శ్రీకాంత్, సంతోష్, శంకర్,మాజీ సర్పంచులు, మరియు గ్రామ పెద్దలు ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.







## బషీరాబాద్‌లో ఘనంగా పల్స్ పోలియో చుక్కల పంపిణీ


**నిజామాబాద్ జిల్లా జూన్28(డీడీ9 వార్త):**

కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్ గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని సర్పంచ్ జమున మహేష్, ఉప సర్పంచ్ చిలివేరి భూమేశ్వర్ కలిసి ప్రారంభించారు. ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి, ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు అరుణ, రూప, వార్డు సభ్యులు బందెల రాజు, నెల్ల రమేష్, అంకడి శేఖర్, రాకేష్ గౌడ్, గ్రామ పెద్దలు నర్రా మోహన్, డాక్టర్ మురళి, విశాల్, నారాయణ, ఆశా కార్యకర్తలు లక్ష్మి, ముత్తు, శిరీష, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## ఇందూరు తిరుమలలో నేడు విశేష పూజలు

**నిజామాబాద్ జిల్లా జూన్28(డీడీ9 వార్త):**

నిజామాబాద్ నగరం నర్సింగ్ పల్లిలోని ఇందూరు తిరుమల క్షేత్రంలో సోమవారం జేష్ఠాభిషేకం, వరుణ యాగం, ఏరువాక పూర్ణిమ కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు మా పల్లె చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు నరసింహదాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఏటా ఒక్కసారి మాత్రమే జరిగే జేష్ఠాభిషేకాన్ని ఉదయం శాస్త్రోక్తంగా చేపడతామని, అనంతరం లోక కల్యాణం కోసం వరుణ యాగాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. భూమాతకు, వ్యవసాయానికి మద్దతుగా నాగళ్లు, ఎద్దులు, వ్యవసాయ పనిముట్లను గౌరవించుకుంటూ ఏరువాక పూర్ణిమ వేడుకలను జరుపుకుంటామని తెలిపారు. వీటితో పాటు ప్రతి పౌర్ణమి మాదిరిగానే సాయంత్రం 6 గంటల నుంచి 8:30 గంటల వరకు గర్భి



ణీలకు దివ్య ప్రసాదాన్ని పంపిణీ చేస్తామని భక్తులందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**నిజామాబాద్ జిల్లా జూన్28(డీడీ9 వార్త):**

భీంగల్ మండల కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ పనులను పూర్తి చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అతి త్వరలోనే వంద పడకల ఆసుపత్రిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన భీంగల్ మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత ప్రభుత్వం అభివృద్ధి పేరుతో కేవలం నాటకాలు ఆడిందని, తమది చేతల్లో చూపించే ప్రజా ప్రభుత్వమని అన్నారు. భీంగల్‌కు కోర్టును మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, ప్రస్తుతం కోర్టు భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అలాగే, ప్రస్తుతం రెవెన్యూ కార్యాలయం జనావాసాలకు దూరంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకుని కార్యాలయాన్ని పంచాయతీరాజ్ వసతి గృహానికి మార్చేందుకు ప్రభుత్వానికి విన్నవిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి విషయంలో ప్రతిపక్షాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజా ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## పోలీసులు మీకోసం

- **ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటాం**
- **సైబర్ నేరలపట్ల అప్రమత్తం గా ఉండాలి**
- **మద్యం సేవించి వాహనాలు నడుపొద్దు**
- **ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి**

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( డిడి9 వార్త న్యూస్)**



సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు కార్యక్రమం బజార్ హతన్నూర్ మండలం వార్త మన్నూర్ గ్రామమలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా బోథ్ సర్సిల్ ఇన్స్పెక్టర్ గురుస్వామి, బజార్ హతన్నూర్ ఎస్ ఐ రమేష్ అవగాహనా సదస్సు నిర్వహించారు వారు మాట్లాడుతూ ముఖ్యంగా ఈమధ్య నకిలీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియాలో వచ్చే లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని, హెల్మెట్ పట్ల అవగాహనా, మద్యం సేవించి వాహనాలు నడపరాదు రోడ్డు ప్రమాదంలో యువత చాలా మంది ప్రమాదలకు గురవుతున్నారు సూచిస్తున్నారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు డయల్ చేయాలని కూడా తెలియజేశారు. సైబర్ నేరాల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా, బలమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించడం, వాటిని ఎప్పటికప్పుడు మార్చడం ముఖ్యం. అలాగే, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఈమెయిళ్ళు, సందేశాల్లోని లింక్‌లను నమ్మకండి. మీ వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ వివరాలను ఎట్టిపరిస్థితుల్లోనూ పంచుకోవద్దు. సైబర్ నేరాలకు గురైనట్లు తెలిస్తే, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలనీ వారు అన్నారు.. వారితో పాటు సర్పంచ్ సిడం ప్రభాకర్, ఉపసర్పంచ్ దేవర్ల శ్రీకాంత్, మాజీ సర్పంచ్ కుర్మా నరమ్మా లక్ష్మణ్,గ్రామస్థులు, పోలీసు సిబ్బంది శ్రీధర్, సుంగు తదితరాలు పాల్గొన్నారు.






## ఓటరు జాబితా ప్రక్షాళనను విజయవంతం చేయాలి

- **మేడపాటి ప్రకాష్ రెడ్డి**

**నిజామాబాద్ జిల్లా జూన్28(డీడీ9 వార్త):**

ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని ఓటరు జాబితా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండేలా ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆదేశాల మేరకు బోధన్ పట్టణంలోని ఎంపీఆర్ కార్యాలయంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రతి మండలానికి నియమించిన ఎంపీ బృంద సభ్యులు, పార్టీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలని సూచించారు. మరణించిన వారి పేర్లు, డూప్లికేట్ నమోదులు, అనర్హుల పేర్ల తొలగింపులో కార్యకర్తలు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, దరఖాస్తులు, సవరణల ప్రక్రియలో పూర్తి సహకారం అందించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బోధన్ నియోజకవర్గ ఇంచార్జి వడ్డీ మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రాంచందర్, జిల్లా కార్యదర్శి రాధా, ఐటీ ఇంచార్జి పిల్లి శ్రీకాంత్, వివిధ మండలాల అధ్యక్షులు పసులోటి గోపికిషన్, సరిన్, గంగాధర్, సుదర్శన్, యోగేష్, మాజీ పట్టణ అధ్యక్షులు బాలరాజు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఆశీర్వాద సభ విజయవంతానికి విస్తృత ఏర్పాట్లు

- **చింతకాని సభా స్థలిని పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు..**

**మణుగూరు.జూన్ 28 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు. ఈ నెల జూన్ 30న నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభ విజయవంతానికి చేపడుతున్న ఏర్పాట్లను చింతకాని సభా స్థలిలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా సభా ప్రాంగణం, పార్కింగ్, తాగునీరు, భద్రత, రవాణా మరియు రైతుల కోసం కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఎమ్మెల్యే రామ్ దాస్ నాయక్, ఎమ్మెల్యే మట్టా రాగమయి పాల్గొన్నారు.





# మోదీ తోనే జల్ జంగిల్ జమీన్ రక్షణ

**తాడ్వాయి మండలం జూన్ 28 (డిడి9 వార్త)**

తెలంగాణ రాష్ట్రంలో గిరిజన ప్రాంతం అభివృధి ఆదిలాబాద్ నుండి అశ్వాపురం వరకు నత్త నడక సాగుతుంది. 12320 చదరపు కిలోమీటర్ గిరిజన ప్రాంతంను అభివృద్ధి చేయడంలో గత పాలకులు నేటి పాలకులు వాగ్దానాలు చేసి దరఖాస్తులు తీసుకొని బుట్టదాఖలు చేస్తున్న పరిస్థితి గమనిస్తున్నాం. గిరిజన ప్రాంతం లో నీళ్ళు, నిధులు, నియామకాలు పక్క దారి పడుతుంటే గిరిజన ప్రజలు ఏమి చేయాలనీ అయోమయ పరిస్థితిలో ఉన్నారు. గిరిజన ప్రాంతంలో ఉన్న వనరుల మీద ప్రేమ గిరిజన ప్రజలపై ఎందుకు చూపడం లేదు అని ప్రశ్నిస్తున్నారు. 2014 నుండి 2026 వరకు ఎక్కడ వేసినా గొంగడి అక్కడే అన్న సామెత గిరిజన ప్రాంత అభివృధి ఉంది. ఐటిడిఏలను నిర్వీర్యం చేసి గిరిజన సబ్ ప్లాన్ నిధులు పక్కదారి మళ్ళించి కంచె చెను మేసింది అన్న చందంగా పాలకుల అవలం బిస్తున్న తీరు చూస్తున్నాం. అడవి భూములు ఆక్రమణ, ప్రభుత్వ భూములు కబ్జా, వనరులు దోపిడీ, నీళ్ళ పంపకాల్లో అన్యాయం, నిధులు దుర్వినియోగం, ఉద్యోగాల పరియుకరణ రోజు రోజు పెరిగిపోతున్న పరిస్థితి రాక్షించే వాడే బక్షేస్తుంటే ఆడిగెవరు లేక దుడ్డు ఉన్నొడిదే రాజ్యం అనీ ఏలుతున్నారు. గిరిజన ప్రాంతంలో ప్రత్యేక రాజ్యాంగ హక్కులు, చట్టాలు, స్కీములు, పథకాలు పీ యం జాన్ మాన్, దర్తి అబా జనజాతి ఉత్కళ యోజన లాంటి కేంద్ర పతాకాలు అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుంది. గత ప్రభుత్వల గిరిజన ప్రాంతం ప్రజల అభివృద్ధి నిర్లక్ష్యం చేస్తున్నందుకు గాను గిరిజన ప్రజలు నూతన ప్రభుత్వ ఏర్పాటు కొరకు ఎదురు చూస్తున్నారు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ద్వారా గిరిజన ప్రాంతం ప్రజలకు అభివృధి, సంక్షేమం జరుగుతుంది అని అటు వైపుగా ఆలోచన చేస్తున్నారు. గిరిజనులు భారతీయ మూలలకు చిహ్నాలుగా ఖ్యాతి గాంచిన సంస్కృతి అనే విషయాన్ని మోదీ కీర్తించిన సందర్భాలు చాలానే ఉన్నాయి. భారతదేశ వ్యాప్తంగా గిరిజనులకు స్వయం ప్రకటిత హక్కులు ఉన్న వాటిని గురించి, వాటి అమలు గురించి బీజేపీ యేతార ప్రభుత్వలు పట్టించుకోవటం లేదు. దేశ స్వాతంత్ర చరిత్రలో బిర్స ముండా యొక్క స్వాతంత్ర్య త్యాగనిరీతిని మోడీ జయంతి సందర్బంగా వివరించిన తీరు ఎంతో అద్భుతం. గిరిజనుల త్యాగల గుర్తించిన మహా గొప్ప రాజా నీతిగల వారు మన ప్రధాని గిరిజనుల పోరాటాలను గుర్తించి , సంస్కృతలను, కాపాడుతూ, గిరిజనుల మీద ప్రేమను, అభిమానాన్ని మనం గుర్తించవచ్చు. అందుకే గిరిజనులు అందరు ఈ ప్రాంతంలో మోదీ పాలనా ఉంటే సర్వతోముఖభివృద్ధి సాధిస్తాము అనే నమ్మకాన్ని కలిగి ఉన్నారు మోదీ వైపు ఈప్రాంతము ఎదురు చూస్తుంది. రాష్ట్ర అభివృద్ధి మన కర్తవ్యం రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకపోవడం. అన్ని విధాలుగా అభివృద్ధి పరచడం. అభివృద్ధిలో మనకు మనమే పోటీగా ఉండే విధంగా తీర్చి దిద్దడమే దీని యొక్క ముఖ్య లక్షణం. జాతి సేవే మన లక్ష్యం జాతీయ అభివృద్ధి మన యొక్క సేవల ద్వారా ప్రభావితం చేస్తూ అత్యుత్తమ జీవన విధానానికి పాటుపడడం మే దీని ఉద్దేశం ప్రజా సంక్షేమం మన లక్ష్యం అణగారిన ప్రజలను దృష్టిలో ఉంచుకొని మన సంక్షేమాన్ని ముందుకు తీసుకు వెళ్ళడం జరుగుతుంది. ప్రజా సంక్షేమం సరైనదిగా ఉంటే, దీక్షా అభివృద్ధి కూడా సరైనదిగానే కొనసాగడానికి అవకాశం ఉంది కాబట్టి ప్రజా సంక్షేమ లక్ష్యంగా పనిచేయడం జరుగుతుంది అభివృద్ధి మన సంకల్పం అన్ని రకాల వనరులను వినియోగించుకుంటూ అభివృద్ధి లక్ష్యంగా పనులను చక్కబెట్టుకుంటూ ప్రగతి పథంలో ముందుకు కదిలే మన సమూహ ఆలోచన అభివృద్ధిలో ముందడుగు వేయడానికి అవకాశాన్ని అందుపుచ్చుకుందాం ఏక్ బారత్ శ్రేష్ఠ భారత్ మజ్బూర్ భారత్ వికాషిత్ భారత్ లక్ష్యంగా మన విధానం కొనసాగుతుంది. అంతే కదా ఈ ప్రాంతం నుండి అనేక సింగరేణి గనుల ఉన్నటువంటి మణుగూరు, కొత్తగూడెం,భూపాలపల్లి, బి టి పి ఎస్, మణుగూరు, బి టి పి ఎస్ కొత్త గూడెం, భారజల కర్మాగారం అశ్వాపురం, అలాగే కాలేశ్వరం ప్రాజెక్ట్, తుపాకులగూడెం బ్యారేజ్ లాంటివి ఎన్నో వనరులు ఉన్న ఇక్కడి వారికి సరైన ఉపాధి లభించలేదని భావిస్తున్నారు. ఐటిడిఏల బలోపేతం ఆదిశగా మోడీ అడుగులు వేస్తారని వేయికళ్లతో ఈప్రాంతం మొత్తం ఎదురుచూస్తున్నారు



**డాక్టర్ ,మైపతి సంతోష్ కుమార్ వానవాసి కళ్యాణ్ పరిషత్**



# చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా విజయవంతంగా పల్స్ పోలియో డ్రైవ్..

**జూన్28 డిడి9 వార్త వెంకటాపురం.**

జాతీయ పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలలో మొత్తం 70 పోలియో బూత్‌లను ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గ్రామాల వారీగా ఏర్పాటు చేసిన బూత్‌లలో గ్రామ సర్పంచులు, వైస్ సర్పంచులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. లక్ష్యంగా ఉన్న 2,373 మంది చిన్నారుల్లో 2,370 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా దాదాపు పూర్తి స్థాయిలో లక్ష్యాన్ని సాధించారు.

ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోరం క్రాంతి కుమార్, ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ బూత్‌లను సందర్శించి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి తల్లిదండ్రులకు పోలియో నిర్మూలనపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, వైస్ సర్పంచులు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# ప్రతి చుక్క.. ప్రతి చిన్నారికి రక్షణ

- **పోలియో రహిత తెలంగాణే లక్ష్యం.**
- **ప్రతి తల్లిదండ్రి పోలియో కార్యక్రమంలో భాగస్వామి కావాలి.**
- **చిన్నారుల ఆరోగ్యం మనందరి బాధ్యత.**
- **ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.**

**డిడి9వార్త / పెద్దపల్లి జూన్ 29:**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆదివారం రోజున నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వైద్యాధికారులతో మరియు స్థానిక నాయకులతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ..ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ..అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి విధిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో రహిత రాష్ట్రంగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పిల్లల ఆరోగ్యం మనందరి బాధ్యత అని తప్పనిసరిగా పల్స్ పోలియో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే విజయరమణ రావు కోరారు. పోలియో అనే రెండు చుక్కలు పిల్లలకి జీవితాంతం రక్షణగా నిలుస్తుందని రాష్ట ప్రభుత్వం అన్ని ప్రాంతాల్లో పోలియో చుక్కల కేంద్రాలను అందుబాటులో ఉంచిందని వాటిని రాష్ట ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచి పలు పథకాలు సాధించిందని గుర్తు చేస్తూ ప్రజలందరూ ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలకు ఆధునీకరణ చేస్తూ త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు వైద్యం పట్ల చిత్తశుద్ధితో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ప్రమోద్, పెద్దపల్లి మున్సిపల్ ఛైర్మన్ నూగిల్ల మల్లయ్య, వైస్ ఛైర్మన్ ముస్కాన్ నాజ్ నయ్యర్, ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్ స్థానిక కౌన్సిలర్ కొట్టే స్వరూప, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.







# కొనసాగుతున్న ఎస్ కే లఫా - జకాత్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు..

- **క్యాన్సర్ బాధితురాలికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం..**
- **మహమ్మద్ ఆశాబి కి నగదు అందజేసిన ట్రస్ట్ ప్రెసిడెంట్ లాల్ మహమ్మద్..**

**మణుగూరు.జూన్ 28 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,బూర్గంపహాడ్ మండలంలో గత కొన్నేళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఎస్ కే లఫా జకాత్ ట్రస్ట్ నిర్వాహకులు ఎస్. కే.లాల్ మహమ్మద్ ఆధ్వర్యంలో శనివారం బూర్గంపహాడ్ మండలానికి చెందిన నిరుపేద మహిళ మహమ్మద్ ఆశాబి గత రెండేళ్లుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకొని, ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ... ఎస్ కే లఫా జకాత్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మండలంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ముందుకు కొనసాగుతున్నామనిమా చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి వచ్చిన ఎటువంటి సమస్యను అయినా సరే.. మా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని అలాగే ఇటీవల ప్రముఖ దేవాలయంలో మహిళపై ధ్వజ స్తంభం పడి మంచానికే పరిమితమై బాధపడుతుంటే ట్రస్ట్ ద్వారా పదివేల రూపాయలు అందజేయడం జరిగిందన్నారు. ఒక్క ఆర్థిక సహాయమే కాకుండా ప్రమాదవశాత్తూ నిరాశ్రయులైన కుటుంబాలకు నిత్యావసర వస్తువులతో పాటు గిన్నెలు, బట్టలు పంచిపెట్టామన్నారు.అలాగే ముందు ముందు కూడా మా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేయడానికి ముందు ఉంటామని ట్రస్ట్ నిర్వాహకులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు నాగూర్ వలీ, రజాక్, బషారత్, నషీర్, అక్తర్, అజీమ్, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో మల్లం పెల్లిలో పోస్టర్ ఆవిష్కరణ

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా అధ్యక్షులు తవిటి దిలిప్ కుమార్ గారి మరియు రాష్ట్ర కార్యదర్శి గట్ల రాజన్న ,ఆధ్వర్యంలో ,జిల్లా ఉపాధ్యక్షులు కోరే రవి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గట్ల వినీత్, సోషల్ మీడియా జిల్లా ఇన్‌చార్జ్ విజయ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ నూనె రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షురాలు శీలవంతుల సునీత, జిల్లా ఉపాధ్యక్షురాలు మొగిలిపల్లి వినోద, జిల్లా కార్యదర్శి వడ్లూరి మనమ్మ, సభ్యులు యాప సౌజన్య తదితరుల సమక్షంలో మల్లంపల్లి మండలంలో "హలో బీసీ – చలో భువనగిరి" రాష్ట్ర స్థాయి సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా పార్టీ నాయకులు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు ఇతర సామాజిక వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో జూలై 5న భువనగిరిలో నిర్వహించే రాజ్యాధికార సమరభేరి సభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా " హలో బీసీ – చలో భువనగిరి ", జై బీసీ ", " జై తెలంగాణ రాజ్యాధికార పార్టీ ", " జై తీన్మార్ మల్లన్న " నినాదాలు మార్మోగాయి.



# గడ్డం భద్రయ్యను సన్మానించిన వంగపల్లి

**డీ డీ 9 వార్త, ములుగు :**

ఎమ్మార్పీఎస్ టీఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు గడ్డం భద్రయ్యను రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ హైదరాబాదులోని విద్యానగర్ కోర్ కమిటీ మరియు జిల్లా అధ్యక్షుల భవిష్యత్ కార్యాచరణ పై జరిగిన సమావేశంలో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీనివాస్ మాదిగ ములుగు జిల్లాలో ఎన్నో ఉద్యమాలు నిర్వహించి పలువురికి ఆదర్శప్రాయాలు అవుతున్న గడ్డం భద్రయ్య సేవలు అభినందనీయమన్నారు. మాదిగల హక్కుల కోసం ఉద్యమించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో గడ్డం భద్రయ్యను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమాలు కొనసాగించాలని వంగ శ్రీనివాస్ మాదిగ సూచించారు.



# రాజకీయ అధికారంలో అణిచివేతపై తిరుగుబాటు చేద్దాం.

- **మాదిగ ల న్యాయమైన వాటా కోసం పోరాటం.**
- **మాదిగ మహా శక్తి రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు అసంపల్లి శ్రీనివాస్.**
- **మాదిగ ప్రజాప్రతినిధులకు సత్కారం.**

**డిడి9వార్త / రామగుండం జూన్ 29:**

ఎన్నికల సమయంలో కవచంగా మాత్రమే వాడుకుంటున్నారని... రాజకీయ అధికారంలో మాత్రం మాదిగలపై జరుగుతున్న అణిచివేతపై తిరుగుబాటు చేద్దామని మాదిగ మహా శక్తి కోరు కమిటీ సభ్యుడు అసంపల్లి శ్రీనివాస్ (వాసు) స్పష్టం చేశారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా రామగుండం ఎంపీటీసీ శ్రీమయి గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో మాదిగ మహాశక్తి బ్రాహ్మణ నియోజకవర్గ మాదిగల ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. సమావేశానికి మాదిగ మహాశక్తి కోర్ కమిటీ సభ్యుడు ఆసంపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో మాదిగల ఓట్లు మాదిగలకే వేసుకోవాలని ఈ సందర్భంగా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఏ రాజకీయ పార్టీ అయినా న్యాయంగా జనాభా దామాషా ప్రకారం మాదిగలకు సముచిత స్థానం కల్పించకపోతే ఇకపై ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇకపై మాదిగ జాతి కులస్తులకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించని పార్టీలను భవిష్యత్తులో బొంద పెడదామని కరాకండిగా చెప్పారు. రాజకీయ అధికారంలో మాదిగలకు న్యాయం జరిగేందుకే మాదిగ మహాశక్తి పురుడు పోసుకుందని స్పష్టం చేశారు. రాజకీయ అధికారంలో న్యాయమైన వాటాను డిమాండ్ చేశారు. అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాలలో అధిక భాగంలో మాదిగ ప్రతినిధులు పోటీ చేసేందుకు అవకాశం కల్పించేందుకు ఐక్యతతో ముందుకు సాగుదాం అన్నారు. షెడ్యూల్డ్ కుల జనాభాలో మాదిగ సమాజం ఒక ముఖ్యమైన భాగంగా ఉందనీ ... రాజకీయంగా ఉన్నత పదవులను పొందే విషయంలో మాదిగ జాతికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగ మహాశక్తి ద్వారా ఉద్యమ స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకెళ్తామని అసంపల్లి శ్రీనివాస్ నొక్కి చెప్పారు. మాదిగ మహాశక్తి ప్రతినిధి మడిపల్లి మల్లేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు ఇంజపూరి పులిందర్, కార్పోరేటర్ కన్రావుల డేవిడ్ రాజ్ ,పెద్దెల్లి ప్రకాష్, బూడిద మహేందర్, జూల లింగయ్య, గంగ ప్రసాద్, విజయ్ కుమార్, పర్లపల్లి బాబు, పుట్ట సదానందం, రాజ్ గోపాల్, భాగ్యలక్ష్మి తోపాటు సుమారుగా 200 మంది మాదిగ మహాశక్తి ప్రతినిధులు పాల్గొన్నారు.







# అనుమతులులేకుండా పెట్రోల్ బంకు నిర్మాణం.

- అక్రమాలకు అడ్డా అంతరంగం గడ్డ.
- దీని వెనుక సూత్రధారులు ఎవరు పాత్రధారులు ఎవరు.
- అనుమతులు లేకుండా కట్టడాల వెనుక రహస్యం ఏమిటి.
- అధికారులకు విన్నవించుకున్న అక్రమంగా కట్టడాలు ఏంటి.

**డిడి9వార్త / పెద్దపల్లి జూన్ 29:**

పెద్దపల్లి జిల్లా అంతర్గా మండలం బ్రాహ్మణపల్లి గ్రామ శివారులోని మండల ప్రజా పరిషత్ అధికారి కార్యాలయం ముందు నూతనంగా నిర్మించినటువంటి పెట్రోల్ బంకుకు ఎలాంటి అనుమతులు లేవని ఇదివరకే స్థానిక తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ నాయకులు, గ్రామస్తులు, అలాగే గ్రామపంచాయతీ నుండి కూడా ఎలాంటి అనుమతులు లేవని నోటీసులు జారీ చేయడం జరిగింది అయినప్పటికీ కూడా దీనికి కారణం ప్రజా ప్రతినిధుల ప్రభుత్వ అధికారుల ఎందుకు ఇలా చేయటం అని గ్రామస్తులు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం జరిగింది. అలాగే వారి అభిప్రాయాలను ఇవ్వడం జరిగింది. ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది ఇప్పటికైనా ప్రభుత్వాన్ని కాదు సంబంధం మిగతా కార్యచరణ చేపట్టడం జరుగుతుందని గ్రామస్తులు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం జరిగింది.,






# విద్యార్థి నేత నుంచి కార్మిక నేతగా.

- నాడు విద్యార్థి... నేడు కార్మికుడు.
- గొడిశెల నరేశ్ - జన్మదినం సందర్భంగా.

**డిడి9వార్త / రామగుండం జూన్ 29:**




రామగుండం రెండు దశాబ్దాలుగా తెలంగాణ పోరాట భూమి మీద చెరగని ముద్ర వేసిన పేరు గొడిశెల నరేశ్. నేడు ఆ పోరాట నాయకులు పుట్టిన రోజు సందర్భంగా ఆయన ప్రస్థానం గురించి.

**విద్యార్థి దశ - పోరాటాలకు శ్రీకారం:**
గోదావరిఖని పట్టణంలో చదువుకుంటున్న కాలంలోనే 2003లో సిపిఐ అనుబంధ విద్యార్థి సంఘం "అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏ ఐ ఎస్ ఎఫ్ "లో అడుగుపెట్టారు నరేశ్. పట్టణ ఉపాధ్యక్షులుగా ప్రస్థానం మొదలుపెట్టి, స్కూళ్లు, కాలేజీల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై, ఎస్ సి , ఎస్ టి, బి సి,సాంఘిక సంక్షేమ హాస్టళ్ల సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించారు.
ఆయన చైతన్యం, సేవా తత్పరతను గుర్తించి 2006 లో ఏ ఐ ఎస్ ఎఫ్,జిల్లా మహాసభల్లో జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఆ తర్వాత విద్యార్థి సమస్యలపై నిర్విరామంగా ఉద్యమించిన ఫలితంగా పార్టీ నాయకత్వం ఆయనను వరుసగా మూడు సార్లు జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకుని గౌరవించింది.

**తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర:**
తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఏ ఐ ఎస్ ఎఫ్,పక్షాన మిలిటెంట్ పోరాటాలు చేసి, అనేక సార్లు ప్రభుత్వ అరెస్టులను, జైలు శిక్షలను సైతం లెక్క చేయకుండా ఉద్యమ బాధ్యతలు నిర్వర్తించారు. ఒక వైపు విద్యార్థి సమస్యలు, మరోవైపు తెలంగాణ కల... రెండింటినీ సమానంగా మోసిన నేత నరేశ్.

**వ్యక్తిగత జీవితం - పోరాటమే ప్రేమ:**
2013లో ఆయన పోరాట పటిమను చూసి వేరే కాలేజీలో చదువుతున్న శ్రీమతి శారద ఆయనను ప్రేమించి వివాహమాడారు. పోరాట యోధుడి కుటుంబంలో ఒక పాప, తర్వాత బాబుపాప ట్విన్స్ జన్మించి ఆ ఇంట ఆనందం నింపారు.

**కార్మిక నేతగా మలుపు - 2017:**
ఉద్యమాల మధ్య చదువు కొనసాగిస్తుండగా, 2017లో తండ్రి సింగరేణిలో ఉద్యోగం చేస్తూ అనారోగ్యంతో మెడికల్ అన్‌ఫిట్ కావడంతో కారుణ్య నియామకం కింద సింగరేణిలో ఉద్యోగం పొందారు నరేశ్. సింగరేణి గనుల్లో అడుగుపెట్టిన నాటి నుండే కార్మికుల కష్టాలు, సమస్యలు ఆయనకు అర్థమయ్యాయి. వెంటనే ఏఐటీయూసీ,లో జీడీకే 11వ ఇంక్లైన్‌లో ఫిట్ అసిస్టెంట్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరుబాట సాగిస్తున్నారు.

**రెండు దశాబ్దాల నిరంతర పోరాటం:**
గత 20 సంవత్సరాలుగా సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల్లో బాధ్యతలు నిర్వహిస్తూ, పార్టీ, యూనియన్ నిర్మాణాన్ని బలోపేతం చేయడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. విద్యార్థి ఉద్యమం నుండి కార్మిక ఉద్యమం వరకు... ఆయన గొంతు ఎప్పుడూ అణచివేతకు వ్యతిరేకంగానే వినిపిస్తుంది.

**నేటి నరేశ్ - రేపటి ఆదర్శం:**
విద్యార్థి నేతగా మొదలైన ప్రస్థానం నేడు కార్మిక నేతగా కొనసాగుతోంది. వందలాది మంది యువకులకు ఆయన స్ఫూర్తి. సమస్య వచ్చినప్పుడు వెనకడుగు వేయకుండా, ప్రజల కోసం పోరాడే గుణం ఆయన సొంతం.

# అంతర్గాం మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం.

- పాల్గొన్న- అంతర్గాం మండల తహసీల్దార్ పడాల వరప్రసాద్, సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్.

**డిడి9వార్త / పెద్దపల్లి జూన్ 29:**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలోని పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని 0-5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారుల కు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని వైద్య ఆరోగ్య శాఖ, అంతర్గాం మండల రెవెన్యూ తహసిల్దార్ పడాల వరప్రసాద్, అంతర్గం వివిధ గ్రామాల సర్పంచులు ఆంగోత్ రవికుమార్ నాయక్ తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మండల రెవెన్యూ అధికారి పడాల వరప్రసాద్, సర్పంచ్ ఆంగోతు రవికుమార్ నాయక్ మాట్లాడుతూసమయం: ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ప్రభుత్వ కార్యాలయాలలో, అంగన్‌వాడీ కేంద్రం లో తల్లిదండ్రులు తమ పిల్లలను సమీప పోలియో బూత్‌కు తీసుకువచ్చి రెండు చుక్కల పోలియో మందు వేయించి,పోలియో రహిత భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని ప్రతి చిన్నారికి రెండు చుక్కలు పోలియోకు శాశ్వత చెక్ పెట్టాలని, పాపకు నేడు ఇచ్చే రెండు చుక్కలు పల్స్ పోలియో వారి నిండు జీవితానికి వెలుగునిచ్చే దీపం అవుతుందని కావున తల్లిదండ్రులు ప్రతి సంవత్సరం కూడా మర్చిపోకుండా వారి పిల్లలకు ఈ పోలియో చుక్కలు వేయించాలని, ఇలా వేయించినప్పుడే వారి జీవితానికి నిండు నూరేళ్లు జీవితాన్ని ఇచ్చిన వారవుతారని కావున తప్పకుండా ప్రతి సంవత్సరం ఈ పోలియో చుక్కలు వేయించాలని అంతర్గాన్ తహసిల్దార్ పడాల వరప్రసాద్, టి టి ఎస్ అంతర్గం గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్ తెలిపారు .ఈ కార్యక్రమంలో అంతర్గాం తహశీల్దార్ పడాల వరప్రసాద్, వివిధ గ్రామాల సర్పంచులు ఆంగోతు రవికుమార్ నాయక్, గాదె స్రవంతి సుధాకర్, మగ్గిడి స్వరూప శ్రీనివాస్, ధార వేణి సాయికుమార్, జూపాక మమత శ్రీనివాస్, ఆరుముల్ల మాధవి మల్లేష్, జాడి లోకేష్, ఉప సర్పంచ్ లు, ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు లగిశెట్టి రాకేష్, ఉపసర్పంచ్ యాదదండ్ల సుమన్, కోదురు పాక మహేష్, మగ్గిడి స్రవంతి రమేష్, వార్డు సభ్యులు, ఆశ వర్కర్ లు,ఏఎన్ఎం లు అంగన్వాడి టీచర్స్, పిల్లల తల్లిదండ్రులు, ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# సేజ్ హై స్కూల్‌లో జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్ విజయవంతం

**జనగాం, జూన్ 28 (డిడి 9 వార్త )బ్యూరో**

జనగామ పట్టణంలోని సేజ్ హై స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్-2026, రోప్ స్కిప్పింగ్ అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు అండర్7 నుంచి ఓపెన్ విభాగం వరకు జరిగిన పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.
పోటీల్లో విజేతలకు ట్రోఫీలు, పతకాలు అందజేయగా, పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. రోప్ స్కిప్పింగ్ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆరోగ్యం, ఫిట్‌నెస్, క్రమశిక్షణపై అవగాహన కల్పించారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సందీప్ అశ్వా హాజరయ్యారు. క్వెస్ట్ మిత్ర ఆర్గనైజేషన్ ఎండీ ఏ. మధు, జిల్లా రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ చైర్మన్ బొల్లం మణికంఠ, కేఐ ల్యాబ్స్ సీఈవో కరీం ఇమ్రాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాదిరెడ్డి రోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోహన్ రెడ్డి మాట్లాడుతూ, చెస్ విద్యార్థుల మేధో వికాసానికి, రోప్ స్కిప్పింగ్ శారీరక దృఢత్వానికి దోహదపడతాయని చెప్పారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడంపై నిర్వాహకులు సంతృప్తి వ్యక్తం చేశారు.




# మల్లూరు లో పల్స్ పోలియో కార్యక్రమం

**మంగపేట జూన్ 28 డీడీ 9 వార్త**

మంగపేట మండలం మల్లూరు గ్రామపంచాయతీ భవనంలో చిన్నారు ల ఆరోగ్య సంరక్షణలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన "పల్స్ పోలియో" కార్యక్రమంలో గ్రామంలో ఉండబడిన 0 నుండి 5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరిగిందని హెల్త్ అసిస్టెంట్ షేక్ హలీమా తెలిపారు. 100% పూర్తి గా గ్రామంలోని పిల్లలందరూ హాజరయ్యారని వారందరికీ వారి వారి తల్లిదండ్రుల సమక్షంలో పోలియో చుక్కల విశిష్టతను వివరించామని "నిండు జీవితానికి రెండు చుక్కలు" పోలియో మందును వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఎం సీతమ్మ స్థానిక ఆశా వర్కర్లు ఏ సాంబలక్ష్మి టి యజ్ఞమ్మ కె వజ్రమ్మ , చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఎల్లంల గ్రామంలో పోలియో చుక్కల కార్యక్రమం

**జనగామ జూన్ 28(డిడి 9వార్త )బ్యూరో**

జనగామ జిల్లా ఎల్లంల గ్రామంలో చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతంగా జరిగింది. గ్రామానికి చెందిన దేవునూరి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి, తల్లిదండ్రులకు పోలియో నిర్మూలన ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఉపసర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.



# స్థానిక 48వ డివిజన్లో లో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం.

**డిడి9వార్త / రామగుండం జూన్ 29:**

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు స్థానిక 48వ డివిజన్ కార్పొరేటర్ రేణుకుంట్ల నిర్మలదేవి తిరుపతి పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, 0-5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు తమ వంతు బాధ్యతగా పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మ , అలాగే చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# నితిన్ నబీన్ పర్యటన విజయవంతానికి బీజేపీ సన్నాహాలు

**జనగామ జూన్ 28(డిడి 9వార్త )బ్యూరో**

బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని లింగాలఘనపూర్ మండలంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) పాల్గొని సభ ఏర్పాట్లపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో సోమిడి వెంకట్ రెడ్డి, గొరిగే సంపత్, కాలే గణేష్, కొమ్మరాజు సందీప్, నల్ల బాబు తదితరులు పాల్గొన్నారు.





# పల్స్ పోలియో _2026 కార్యక్రమంలో పాల్గొన్న ఉప సర్పంచ్ గాండ్ల సురేష్..

- **పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని పిలుపు.**

**మణుగూరు.జూన్ 28 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం,సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధి లోని అశోక్ నగర్ & సాయినగర్ లోని హెల్త్ సబ్ సెంటర్ లలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో 2026 కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేసిన ఉప సర్పంచ్ గాండ్ల సురేష్,13వ వార్డు సభ్యులు ఎదలపల్లి శారద గార్లు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాలలోపు పిల్లలు పోలియో చుక్కలు వేయించుకోవాలని, పోలియో రహిత భారతదేశాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో Anm సుమ, ఆశా వర్కర్లు దుర్గ, లక్ష్మి, శైలజ, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కొలిపాక రామ తదితరులు పాల్గొన్నారు.

# డాజిల్ క్లాత్ స్టోర్ ను ప్రారంభించిన ఎంపీ ఈటెల,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**(డిడి9 వార్త)మేడ్చల్:**

మేడ్చల్ పట్టణంలోని జాతీయ రహదారి 44కు అనుకొని కెఎఫ్ సి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన డాజిల్ క్లాత్ స్టోర్ ను ఎంపీ ఈటెల, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి లు ముఖ్య అతిథిలుగా హాజరై ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ఎంపీ ఈటెల కు, ఎమ్మెల్యే మల్లారెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం క్లాత్ స్టోర్ నిర్వాహకులు క్రాంతి కుమార్ మాట్లాడుతూ తక్కువ ధరల్లో వినియోగదారులకు నాణ్యమైన బట్టలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.అన్ని రకాల నాణ్యమైన బ్రాండ్ లు ఈ షోరూంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ షో రూమ్ లో షార్ట్స్,టీ షార్ట్స్, జాగింగ్,వాకింగ్,ఫార్మల్ బట్టలతో పాటుగా లేటెస్ట్ కలెక్షన్ అందుబాటులో ఉంటుందని తెలియజేశారు.రూ.199 నుండి మొదలై రూ.1300ల వరకు రేట్లు ఉన్నాయని వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు అకిటి నవీన్ రెడ్డి,ఎల్లంపేట మున్సిపల్ చైర్ పర్సన్ లావుడ్య శ్రీదేవి,కౌన్సిలర్ సద్ది నిషిత రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామన్నగారి ప్రభాకర్,నాయకులు నడికొప్పు నాగరాజు,శైలేందర్,మండల రవి,వంగేటి రాజి రెడ్డి,సద్ది సుశాంత్ రెడ్డి,విఠల్,రాజు నాయక్,శ్రీనివాస్ రెడ్డి, నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.





# జలమయంలో తూప్రాన్ ప్రధాన రహదారి ....

**డిడి9 వార్త, తూప్రాన్**

కురుస్తున్న వర్షాలకు తూప్రాన్ ప్రధాన రహదారి పై నీరు ప్రవహిస్తుంది.తూప్రాన్ పట్టణంలోని శబరి మార్కెట్ ముందు పూర్తిగా నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా మారింది.ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ తేలికపాటి వర్షాలకే పరిస్థితి ఇలా ఉంటే రాబోయే కాలంలో బారి వర్షాలకు పట్టణ పరిస్థితి ఎలా మారుతుంది అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మున్సిపల్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.రహదారిపై రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరుతున్నారు







# చిన్నపాటి వర్షానికే దళిత వాడలో అల్లకల్లోలం..

- **ఇంట్లోకి చేరిన వర్షపు నీటితో తీవ్ర ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు.**
- **కాలువలు శుభ్రం చేసేందుకు వయోవృద్ధులే స్వయంగా రంగంలోకి దిగాల్సిన దుస్థితి.**
- **ప్రతి వర్షా కాలంలో ఇదే సమస్య ఎదురవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్న స్థానికులు.**

**అశ్వాపురం.జూన్ 28 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండలం లోని SC కాలనీ లో ఆదివారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి ఈ ప్రాంతమంతా జలమయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారంతా తమ ఆవేదనను వెలిబుచ్చుతూ, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు? అంటూ ప్రశ్నిస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు. అందరూ పంచాయతీ కార్మికులే అయినా, వారి ఎస్సీ కాలనీకి మాత్రం కనీస సౌకర్యాలకు నోచుకోని దుస్థితి. వర్షం అనంతరం కాలనీలోని పరిస్థితులను పరిశీలించిన యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్ మాట్లాడుతూ, వెంటనే కాలువలను శుభ్రపరచి, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అశ్వాపురం సెక్రెటరీ,సర్పంచ్ కు, సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఎస్సీ కాలనీ వాసుల బాధలు వర్ణనాతీతం అని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు నరేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.



# చికిత్స పొందుతూ కన్నుమూసిన వాలీబాల్ క్రీడాకారుడు

**కన్నాయిగూడెం,జూన్28 (డిడి9 వార్త) :**



ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని చింతగూడెం సమీపంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సర్వాయి గ్రామానికి చెందిన వాలీబాల్ క్రీడాకారుడు నల్లబోయిన రాజ్‌కుమార్ చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఇదే ప్రమాదంలో సింగారం గ్రామానికి చెందిన మట్టి మహేష్ ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు.

పలు వాలీబాల్ టోర్నమెంట్లలో తన జట్టుకు ఎన్నో విజయాలు అందించిన రాజ్‌కుమార్ అకాల మరణంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, క్రీడాభిమానులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఆయన మృతికి పలువురు క్రీడాకారులు, స్థానికులు సంతాపం తెలిపారు.




# ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేయించాలి..

**బోయిన్పల్లి 28 జూన్ (డిడి9 వార్త) :**

హైదరాబాద్ బోయిన్పల్లిలో నిర్వహించిన "పల్స్ పోలియో" కార్యక్రమం మొదటి రోజు అత్యంత విజయవంతంగా ముగిసింది. మొదటి రోజు పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన మిగిలిన పిల్లల కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రేపు (సోమవారం), ఎల్లుండి (మంగళవారం) రెండు రోజుల పాటు వైద్య సిబ్బంది, వాలంటీర్లు, ఆశా కార్యకర్తలు,మరియు అంగన్వాడీ టీచర్లు కలిసి ఇంటింటికీ తిరుగుతారన్నారు. మొదటి రోజు రాలేకపోయిన ప్రతి ఒక్క చిన్నారిని గుర్తించి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులందరూ అలసత్వం వహించకుండా, తమ ఇంట్లో ఐదేళ్ల లోపు పిల్లలు ఉంటే రేపు, ఎల్లుండి వచ్చే సిబ్బంది ద్వారా తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పిల్లలను అంగవైకల్యం నుండి విముక్తులను చేయాలన్నారు. జరిగిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు, అంగన్వాడీ టీచర్లకు, వాలంటీర్లకు మరియు సహకరించిన తల్లిదండ్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.






# నూతన వారపు సంతను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

- **ప్రజలకు, రైతులకు, చిన్న వ్యాపారులకు మరింత చేరువలో మార్కెట్ సౌకర్యం.**

**మణుగూరు.జూన్ 28 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,మణుగూరు మండలంలోని బస్ డిపో - జూనియర్ కళాశాల సందులో నూతనంగా ఏర్పాటు చేసిన వారపు సంత (అంగడి) ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం సాయంత్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలు, రైతులు, చిన్న వ్యాపారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మణుగూరులోనే వారపు సంత ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సంత ద్వారా స్థానిక రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునే అవకాశం కలుగుతుందని, చిన్న వ్యాపారులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. గతంలో వారపు సంత కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు మణుగూరులోనే సంత అందుబాటులోకి రావడంతో ప్రజలకు సమయం, ఖర్చు ఆదా అవుతుందని పేర్కొన్నారు.ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ నూతన వారపు సంత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు.

ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, వ్యాపారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు

- **డాక్టర్ క్రాంతి కుమార్**

**కన్నాయిగూడెం, జూన్28(డిడి9 వార్త)**

కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆదివారం డాక్టర్ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. పీహెచ్‌సీ పరిధిలో మొత్తం 23 పోలియో బూతులను ఏర్పాటు చేసి, అప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్లలోపు వయసు గల 1,842 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ క్రాంతి మాట్లాడుతూ.. పోలియో మహమ్మారి రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఫార్మసీ ఆఫీసర్, ఆశా కార్యకర్తలు మరియు అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఫిఫా ప్రపంచకప్‌లో సంచలనం..
## 52 ఏళ్ల తర్వాత కాంగో తొలి చారిత్రక విజయం!



- **ప్రపంచకప్‌లో కాంగో తొలి చారిత్రక విజయం**
- **ఉజ్బెకిస్థాన్‌పై 3-1 తేడాతో ఘన విజయం**
- **గ్రూప్ దశ దాటి నాకౌట్‌కు అర్హత సాధించిన కాంగో**
- **రౌండ్ ఆఫ్ 32లో ఇంగ్లాండ్‌తో తలపడనున్న ఆఫ్రికా జట్టు**

ఫిఫా ప్రపంచకప్‌లో డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో (డీఆర్ కాంగో) సరికొత్త చరిత్ర సృష్టించింది. 52 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ తమ మొట్టమొదటి ప్రపంచకప్ విజయాన్ని నమోదు చేసింది. ఉజ్బెకిస్థాన్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో 31 తేడాతో ఘన విజయం సాధించి, టోర్నమెంట్ చరిత్రలో తొలిసారి నాకౌట్ (రౌండ్ ఆఫ్ 32) దశకు అర్హత సాధించింది.
ఈ మ్యాచ్‌లో ఓ దశలో ఒక గోల్ వెనుకబడినప్పటికీ, కాంగో అద్భుతంగా పుంజుకుంది. ఆట 10వ నిమిషంలో ఉజ్బెకిస్థాన్ ఆటగాడు ఎల్డోర్ షోమురోడోవ్ గోల్ చేసి జట్టుకు ఆధిక్యాన్ని అందించాడు. అయితే, ద్వితీయార్థంలో కాంగో ఎదురుదాడికి దిగింది. 68వ నిమిషంలో లభించిన పెనాల్టీని యోవానే విస్సా గోల్‌గా మార్చి స్కోరును 11తో సమం చేశాడు. ఆ తర్వాత కేవలం 10 నిమిషాలకే, 78వ నిమిషంలో సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన ఫిస్టన్ మాయేలే మరో గోల్ చేసి కాంగోకు 21 ఆధిక్యాన్ని అందించాడు. ఇంజూరీ టైమ్‌లో విస్సా తన రెండో గోల్ కొట్టి కాంగో విజయాన్ని ఖాయం చేశాడు. ఈ విజయంతో కాంగో జట్టు ఉత్తమ మూడో స్థానం పొందిన జట్లలో ఒకటిగా నాకౌట్‌కు అర్హత సంపాదించింది. ఈ ఓటమితో ఉజ్బెకిస్థాన్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. కాంగో దేశం గతంలో 1974లో 'జైర్' పేరుతో ప్రపంచకప్‌కు అర్హత సాధించినా ఒక్క మ్యాచ్ కూడా గెలవలేకపోయింది. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత టోర్నీలో అడుగుపెట్టి చారిత్రక విజయం సాధించడం విశేషం. జులై 1న అట్లాంటాలో జరిగే రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్‌లో కాంగో పటిష్టమైన ఇంగ్లాండ్‌తో తలపడనుంది.

# ఐర్లాండ్‌తో రెండో టీ20...
# తప్పక నెగ్గాల్సిన పోరులో టాస్ గెలిచిన భారత్

- **బెల్ ఫాస్ట్‌లో భారత్-ఐర్లాండ్ రెండో టీ20**
- **మొదట బౌలింగ్ చేయాలని నిర్ణయించిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్**
- **సూర్యాన్ష్ షెడ్గే, ప్రిన్స్ యాదవ్ భారత జట్టులో అరంగేట్రం**
- **ఈ మ్యాచ్ గెలిచి సిరీస్ సమం చేయాలని చూస్తున్న టీమిండియా**
- **ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి ఐర్లాండ్**

**డిడి9 వార్త:**

ఐర్లాండ్‌తో రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో కీలకమైన రెండో మ్యాచ్‌లో భారత జట్టు టాస్ గెలిచింది. బెల్ ఫాస్ట్‌లోని సివిల్ సర్వీస్ క్రికెట్ క్లబ్ మైదానంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మొదట బౌలింగ్ ఎంచుకున్నాడు. తొలి మ్యాచ్‌లో అనూహ్యంగా ఓటమి పాలైన టీమిండియాకు, సిరీస్‌ను సమం చేయాలంటే ఈ మ్యాచ్‌లో విజయం తప్పనిసరి. ఈ నేపథ్యంలో భారత జట్టు రెండు మార్పులతో బరిలోకి దిగుతోంది. యువ ఆటగాళ్లు సూర్యాన్ష్ షెడ్గే, ప్రిన్స్ యాదవ్‌లకు ఈ మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేసే అవకాశం లభించింది. వాషింగ్టన్ సుందర్, ప్రసిద్ధ్ కృష్ణ స్థానంలో వీరిని జట్టులోకి తీసుకున్నారు. మరోవైపు, తొలి మ్యాచ్‌లో గెలిచిన ఉత్సాహంలో ఉన్న ఐర్లాండ్ జట్టు ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగుతోంది.
టాస్ గెలిచిన అనంతరం కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ, వాతావరణ పరిస్థితుల కారణంగానే బౌలింగ్ ఎంచుకున్నట్లు తెలిపాడు. "ఎప్పుడైనా వర్షం పడే సూచనలు ఉన్నాయి. దానిని సద్వినియోగం చేసుకోవాలనుకుంటున్నాం. తొలి మ్యాచ్ మాకు ఒక చేదు అనుభవం. కానీ జట్టులో అనుభవజ్ఞులైన ఆటగాళ్లు ఉన్నారు. ఈరోజు తెలివైన క్రికెట్ ఆడతాం" అని అయ్యర్ అన్నాడు.
కొత్త ఆటగాళ్ల గురించి మాట్లాడుతూ, "సూర్యాన్ష్ షెడ్గే ఒక విధ్వంసకర బ్యాటర్. దేశవాళీ క్రికెట్, ఐపీఎల్‌లో బాగా రాణించాడు. ఇక ప్రిన్స్‌కు ఇది తొలి మ్యాచ్ కావడంతో అతనిపై ఒత్తిడి పెట్టాలనుకోవడం లేదు. అతను పరిస్థితులకు తగ్గట్టుగా రాణిస్తాడని నమ్మకం ఉంది" అని వివరించాడు.
మరోవైపు, ఐర్లాండ్ కెప్టెన్ లోర్కాన్ టకర్ మాట్లాడుతూ, తాము మొదట బ్యాటింగ్ చేయడమే మంచిదని భావిస్తున్నట్లు చెప్పాడు. "పిచ్‌ను త్వరగా అంచనా వేయాలనుకుంటున్నాం. గత మ్యాచ్‌లో మా బౌలర్లు అద్భుతంగా రాణించి భారత బ్యాటర్లను కట్టడి చేశారు. అదే స్ఫూర్తితో ఈ మ్యాచ్‌లో కూడా రాణిస్తాం" అని ధీమా వ్యక్తం చేశాడు. ఐర్లాండ్ ఆటగాడు హ్యారీ టెక్టర్ ఈ మ్యాచ్‌తో 100వ టీ20 ఆడుతుండటం విశేషం.



కాగా, తొలి టీ20లో ఐర్లాండ్ 34 పరుగుల తేడాతో భారత్‌పై గెలిచింది. అంతర్జాతీయ క్రికెట్‌లో ఐర్లాండ్ చేతిలో భారత్‌కు అదే తొలి ఓటమి కావడం గమనార్హం. ఈ పరాభవానికి ప్రతీకారం తీర్చుకుని సిరీస్‌ను 11తో సమం చేయాలని టీమిండియా పట్టుదలగా ఉంది.
కాగా, టీనేజ్ సంచలనం వైభవ్ సూర్యవంశీని ఈ మ్యాచ్ లోనూ తుదిజట్టులోకి తీసుకోలేదు.

**ఇరు జట్ల వివరాలు:**

భారత్: అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ, శివమ్ దూబే, సూర్యాన్ష్ షెడ్గే, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్.

ఐర్లాండ్: టిమ్ టెక్టర్, రాస్ అడైర్, హ్యారీ టెక్టర్, లోర్కాన్ టక్కర్ (కెప్టెన్ & వికెట్ కీపర్), బెంజమిన్ కాలిట్జ్, గారెత్ డెలానీ, జార్జ్ డాక్రెల్, లియామ్ మెక్‌కార్తీ, మాథ్యూ హంఫ్రీస్, జై ముంద్రా, మాథ్యూ హోలార్డ్.

# రెండో టీ20కి ముందు..
## టీమిండియాకు బెల్ ఫాస్ట్ లో ప్రత్యేక విందు



- **ఐర్లాండ్ పర్యటనలో ఉన్న టీమిండియాకు ప్రత్యేక ఆతిథ్యం**
- **బెల్ ఫాస్ట్ లో విందు ఏర్పాటు చేసిన భారత కాన్సులేట్ జనరల్**
- **కార్యక్రమంలో పాల్గొన్న ప్రవాస భారతీయులు, ప్రముఖులు**
- **తొలి టీ20లో ఐర్లాండ్ చారిత్రక విజయం సాధించిన వేళ ఈ విందు**
- **సిరీస్ సమం చేసేందుకు నేడు రెండో మ్యాచ్ ఆడనున్న భారత్**

**డిడి9 వార్త:**

ఐర్లాండ్ పర్యటనలో ఉన్న భారత క్రికెట్ జట్టుకు బెల్ ఫాస్ట్ లో ప్రత్యేక ఆతిథ్యం లభించింది. భారత కాన్సులేట్ జనరల్ కిరణ్ ఖత్రీ ఆధ్వర్యంలో టీమిండియా గౌరవార్థం ఒక విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఎంతో ఆహ్లాదకరమైన, స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. భారత జట్టు సభ్యులతో పాటు, స్థానిక ప్రవాస భారతీయులు, పలువురు ప్రముఖులు ఇందులో పాల్గొన్నారు.
రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్ లో భాగంగా టీమిండియా ప్రస్తుతం బెల్ ఫాస్ట్ లో ఉంది. ఇప్పటికే జరిగిన తొలి మ్యాచ్ లో ఐర్లాండ్ చారిత్రక విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, సిరీస్ సమం చేయాలనే పట్టుదలతో భారత్ ఇవాళ రెండో మ్యాచ్ కు సిద్ధమవుతోంది. ఈ కీలక మ్యాచ్ కు ముందు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం జట్టులో నూతనోత్సాహాన్ని నింపింది.
ఈ సందర్భంగా ఆటగాళ్లు ప్రవాస భారతీయులతో కలిసి ఫొటోలు దిగుతూ సందడి చేశారు. క్రికెట్ ద్వారా ప్రజలను ఎలా దగ్గర చేయవచ్చో ఈ సందర్భం మరోసారి చాటి చెప్పింది. ఈ కార్యక్రమం బెల్ ఫాస్ట్ లో భారతీయ స్ఫూర్తిని నింపడంతో పాటు, ఒకరకంగా క్రికెట్ దౌత్యానికి నిదర్శనంగా నిలిచింది.

# ఫిఫా వరల్డ్ కప్: గ్రూప్ దశ ముగిసింది.. అసలు సిసలు సమరం ఇప్పుడే!

- **ఫిఫా వరల్డ్ కప్ 2026లో నాకౌట్ పోరుకు రంగం సిద్ధం**
- **ప్రపంచకప్ చరిత్రలో 19 గోల్స్‌తో అత్యధిక గోల్స్ సాధించిన ఆటగాడిగా మెస్సీ రికార్డ్**
- **ఆరు వేర్వేరు ప్రపంచకప్‌లలో గోల్స్ చేసిన తొలి ఆటగాడిగా క్రిస్టియానో రొనాల్డో ఘనత**
- **సంచలనం సృష్టించి నాకౌట్ చేరిన కేప్ వర్దె.. నిరాశగా వెనుదిరిగిన ఉరుగ్వే, టర్కీ**
- **గోల్డెన్ బూట్ రేసులో మెస్సీ, రొనాల్డో, ఎంబాపే, హాలాండ్ మధ్య తీవ్ర పోటీ**

**డిడి9 వార్త:**

ప్రపంచ ఫుట్‌బాల్ అభిమానులు ఎంతో ఆసక్తిగా వీక్షిస్తున్న ఫిఫా వరల్డ్ కప్ 2026లో గ్రూప్ దశ సమరం ముగిసింది. ఎన్నో మరపురాని క్షణాలు, రికార్డు బ్రేకింగ్ ప్రదర్శనలు, అనూహ్య ఫలితాలతో అభిమానులను అలరించిన ఈ మెగా టోర్నీ ఇప్పుడు అసలు సిసలు పోరుకు సిద్ధమైంది. రౌండ్ ఆఫ్ 32 నాకౌట్ దశకు రంగం సిద్ధమవడంతో ఉత్కంఠ తారస్థాయికి చేరింది.
ఈ టోర్నీ ఆరంభం నుంచి అందరి దృష్టి దిగ్గజ ఆటగాళ్లైన లియోనెల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో, కిలియన్ ఎంబాపే, ఎర్లింగ్ హాలాండ్‌పైనే నిలిచింది. అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ స్టార్లు మైదానంలో మ్యాజిక్ చేశారు.
ముఖ్యంగా, తమ కెరీర్‌లో చివరి ప్రపంచకప్ ఆడుతున్నారని భావిస్తున్న మెస్సీ (39), రొనాల్డో (41) అద్భుత ప్రదర్శనలతో చరిత్రను తిరగరాశారు. అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ తన వరల్డ్ కప్ గోల్స్ సంఖ్యను 19కి పెంచుకుని, ఫిఫా ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక గోల్స్ సాధించిన ఆటగాడిగా సరికొత్త రికార్డు సృష్టించాడు. మరోవైపు, పోర్చుగల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో ఆరు వేర్వేరు ప్రపంచకప్‌లలో గోల్స్ చేసిన తొలి ఆటగాడిగా నిలిచి తన ప్రత్యేకతను చాటుకున్నాడు.
ఈ దిగ్గజాలకు పోటీగా యువతరం కూడా సత్తా చాటుతోంది. ఫ్రాన్స్ సంచలనం కిలియన్ ఎంబాపే తన ఖాతాలో మరో నాలుగు గోల్స్ వేసుకుని, మొత్తం 16 ప్రపంచకప్ గోల్స్‌తో రికార్డుల దిశగా దూసుకెళుతున్నాడు.
తొలిసారి ప్రపంచకప్‌లో అడుగుపెట్టిన నార్వే స్టార్ ఎర్లింగ్ హాలాండ్, గ్రూప్ దశలోనే నాలుగు గోల్స్ సాధించి గోల్డెన్ బూట్ రేసులో తాను కూడా ఉన్నానని నిరూపించుకున్నాడు. దీంతో ఈ నలుగురి మధ్య గోల్డెన్ బూట్ కోసం జరిగే పోటీ టోర్నీకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



ఈ వరల్డ్ కప్‌లో కొన్ని జట్లు సంచలనాలు సృష్టిస్తే, మరికొన్ని తీవ్రంగా నిరాశపరిచాయి. అంచనాలు లేకుండా బరిలోకి దిగిన కేప్ వెర్దె జట్టు, అద్భుతమైన డిఫెన్స్, అసాధారణమైన పోరాట పటిమతో బలమైన ప్రత్యర్థులను సైతం వెనక్కి నెట్టి నాకౌట్ దశకు చేరింది. గోల్ కీపర్ వోజిన్హా అద్భుత సేవింగ్‌లతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.
మరోవైపు, ఫెడెరికో వాల్వర్డే, డార్విన్ నూనెజ్ వంటి స్టార్ ఆటగాళ్లతో బరిలోకి దిగిన ఉరుగ్వే, వరుసగా రెండోసారి గ్రూప్ దశలోనే ఇంటిముఖం పట్టింది. డార్క్ హార్స్‌గా భావించిన టర్కీ కూడా పేలవ ప్రదర్శనతో టోర్నీ నుంచి నిష్క్రమించింది.
ఇక నాకౌట్ దశలో కొన్ని ఆసక్తికరమైన పోరులు అభిమానులను అలరించనున్నాయి. బలమైన డిఫెన్స్‌కు పేరుగాంచిన నెదర్లాండ్స్, మొరాకో మధ్య జరిగే మ్యాచ్ హోరాహోరీగా సాగే అవకాశం ఉంది.
అలాగే, ఫేవరెట్ జట్లలో ఒకటైన ఫ్రాన్స్‌కు, క్రమశిక్షణతో కూడిన ఆటతీరు కనబరిచే స్వీడన్‌కు మధ్య పోరు ఆసక్తి రేపుతోంది. బ్రెజిల్ అటాకింగ్‌కు, జపాన్ తనదైన శైలి ఆటకు మధ్య జరిగే మ్యాచ్ కూడా ఉత్కంఠభరితంగా ఉంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గ్రూప్ దశలో అద్భుత క్షణాలను అందించిన ఈ టోర్నీ, నాకౌట్ దశలో ఎలాంటి మలుపులు తీసుకుంటుందోనని ప్రపంచవ్యాప్తంగా ఫుట్‌బాల్ ప్రేమికులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

# యూఎస్ ఓపెన్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లిన శ్రీకాంత్..

**డిడి9 వార్త:**


భారత బ్యాడ్మింటన్ ప్లేయర్ కిదాంబి శ్రీకాంత్ యూఎస్ ఓపెన్ టోర్నీలో పురుషుల సింగిల్స్ టైటిల్‌కు అడుగు దూరంలో నిలిచాడు. టోర్నీ ఆరంభం నుంచి సత్తాచాటుతున్న అతను ఫైనల్‌లో అడుగుపెట్టాడు. ఆదివారం జరిగిన సెమీస్‌లో శ్రీకాంత్.. జపాన్‌కు చెందిన యుడై ఒకిమోటోపై పోరాడి గెలిచాడు. మూడో గేములో ఫలితం తేలగా 2220, 1521, 2119 తేడాతో ప్రత్యర్థిని ఓడించాడు. మ్యాచ్ గంటా 12 నిమిషాలపాటు సుదీర్ఘంగా సాగింది. ప్రత్యర్థి నుంచి శ్రీకాంత్ తీవ్ర పోటీ ఎదుర్కొన్నాడు. అయినప్పటికీ అతను పట్టుదల కోల్పోలేదు. తన అనుభవాన్ని అంతా ప్రదర్శించి చివరికి పై చేయి సాధించాడు. మాజీ వరల్డ్ నం.1 అయిన శ్రీకాంత్ వ్యక్తిగత టైటిల్ గెలిచి ఏళ్లు అవుతుంది. 2017లో అతను చివరిసారిగా ఫ్రెంచ్ ఓపెన్‌లో విజేతగా నిలిచాడు. అప్పటి నుంచి అతను మరో టైటిల్ కోసం నిరీక్షిస్తూనే ఉన్నాడు. గతేడాది మలేసియా మాస్టర్స్, సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ టోర్నీల్లో ఫైనల్‌కు చేరినా నిరాశ తప్పలేదు. మరి, యూఎస్ ఓపెన్ టోర్నీలో శ్రీకాంత్ 9 ఏళ్ల టైటిల్ నిరీక్షణకు తెరదించుతాడా? చూడాలి. సోమవారం సు లీ యాంగ్ (చైనీస్ తైపీ)తో శ్రీకాంత్ తాడోపేడో తేల్చుకోనున్నాడు.

**రౌనక్, దేవిక ఔట్**

టోర్నీలో యువ ప్లేయర్లు రౌనక్ చౌహాన్, దేవిక సిహాగ్ సంచలన ప్రదర్శన ముగిసింది. సెమీస్‌లో వారు పరాజయం పాలై ఇంటిదారిపట్టారు. మెన్స్ సింగిల్స్ మ్యాచ్‌లో చైనీస్ తైపీకి చెందిన సు లీ యాంగ్‌తో తలపడిన రౌనక్ 1721, 1921 తేడాతో పోరాడి ఓడిపోయాడు. ఇక, మహిళల సింగిల్స్ మ్యాచ్‌లో దేవిక సంచలన పోరాటం వృథా అయ్యింది. డెన్మార్క్ క్రీడాకారిణి లైన్ క్రిస్టోఫెర్సెన్ చేతిలో 2115, 1121, 1521 తేడాతో ఓడిపోయింది. తొలి గేము నెగ్గినప్పటికీ మిగతా రెండు గేముల్లో ప్రత్యర్థిని నిలువరించలేకపోయింది.

# ఆగని మెస్సీ గోల్స్ వేట.. ఫిఫా వరల్డ్ కప్ చరిత్రలో తొలి ఆటగాడిగా సరికొత్త రికార్డు!

- **ఫిఫా వరల్డ్ కప్‌లో వరుసగా 7 మ్యాచ్‌లలో గోల్ చేసిన తొలి ఆటగాడిగా మెస్సీ**
- **జోర్డాన్‌పై ఫ్రీకిక్‌తో గోల్ చేసి ఈ అరుదైన రికార్డును నెలకొల్పిన సాకర్ స్టార్**
- **వరల్డ్ కప్స్‌లో తన మొత్తం గోల్స్ సంఖ్యను 19కి పెంచుకున్న వైనం**
- **ఆరు ఫిఫా వరల్డ్ కప్‌లు ఆడిన ఏకైక పురుష ఆటగాడిగానూ మరో ఘనత**
- **గోల్డెన్ బూట్ రేసులోనూ ఇతర స్టార్ ఆటగాళ్ల కంటే ముందున్న మెస్సీ**



**డిడి9 వార్త:**

ఫుట్‌బాల్ దిగ్గజం, అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ తన అద్భుతమైన కెరీర్‌లో మరో చారిత్రక మైలురాయిని అందుకున్నాడు. ఫిఫా వరల్డ్ కప్ చరిత్రలో వరుసగా ఏడు మ్యాచ్‌లలో గోల్ చేసిన తొలి ఆటగాడిగా సరికొత్త రికార్డు సృష్టించాడు. ఆదివారం డల్లాస్ స్టేడియంలో జోర్డాన్‌తో జరిగిన ఫైనల్ గ్రూప్ మ్యాచ్‌లో ఈ అరుదైన ఘనతను సాధించాడు.
ఈ మ్యాచ్‌లో మెస్సీకి మొదట తుది జట్టులో చోటు దక్కలేదు. అయితే, ఆట 60వ నిమిషంలో సబ్‌స్టిట్యూట్‌గా మైదానంలోకి అడుగుపెట్టాడు. ఆ తర్వాత ఆట 80వ నిమిషంలో లభించిన ఫ్రీకిక్‌ను అద్భుతంగా గోల్‌గా మలిచాడు. దీంతో అర్జెంటీనా విజయాన్ని ఖాయం చేయడమే కాకుండా తన రికార్డుల జాబితాను మరింత పెంచుకున్నాడు.
ఈ గోల్‌తో ప్రపంచకప్ టోర్నమెంట్లలో మెస్సీ మొత్తం గోల్స్ సంఖ్య 19కి చేరింది. తద్వారా ఆల్‌టైమ్ రికార్డును మరింత మెరుగుపరుచుకున్నాడు. అంతేగాక ప్రస్తుత గోల్డెన్ బూట్ రేసులో కైలియన్ ఎంబాపే, ఉస్మాన్ డెంబెలె, వినిసియస్ జూనియర్, ఎర్లింగ్ హాలాండ్ వంటి స్టార్ ఆటగాళ్ల కంటే రెండు గోల్స్ ఆధిక్యంలో ఉన్నాడు.
మెస్సీ గోల్స్ పరంపర 2022 ఖతార్ వరల్డ్ కప్‌లోని రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌తో ప్రారంభమైంది. ఆ తర్వాత నెదర్లాండ్స్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్, క్రొయేషియాతో సెమీఫైనల్‌లో పెనాల్టీల ద్వారా గోల్స్ చేశాడు. ఫ్రాన్స్‌తో జరిగిన ఫైనల్‌లోనూ పెనాల్టీతో పాటు అదనపు సమయంలో మరో గోల్ కొట్టాడు. ప్రస్తుత టోర్నీలో అల్జీరియాపై హ్యాట్రిక్, ఆస్ట్రియాపై డబుల్ గోల్స్‌తో ఈ పరంపరను కొనసాగించాడు.
ఇది మెస్సీకి ఆరవ ఫిఫా వరల్డ్ కప్ (2006, 2010, 2014, 2018, 2022, 2026). ఆరు ప్రపంచకప్‌లలో పాల్గొన్న ఏకైక పురుష ఆటగాడిగా కూడా మెస్సీ రికార్డు సృష్టించాడు. ప్రస్తుతం నాకౌట్ రౌండ్లకు అర్జెంటీనా చేరుకోవడంతో మెస్సీ తన రికార్డులను మరింతగా పెంచుకునే అవకాశం ఉంది.



## ఆనాటి సవాళ్లు, అవమానాలే నన్ను స్ట్రాంగ్‌గా ఉండేలా చేశాయి..

టాలీవుడ్ యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే 'మిచ్చర్ బచ్చన్' సినిమాతో ఇండస్ట్రీకి వచ్చి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించినప్పటికీ అమ్మడుకి ఒక్క హిట్ కూడా పడలేదు. అయినప్పటికీ భాగ్యశ్రీ బోర్సేకు వరుస అవకాశాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు రెండు భారీ ప్రాజెక్ట్స్‌లో నటిస్తూ ఫుల్ బిజీగా గడుపుతున్నారు. 'సెయాన్' మూవీతో కోలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టబోతున్నారు. అలాగే తెలుగులో అక్కినేని అఖిల్ నటిస్తున్న 'లెనిన్' చిత్రంలో హీరోయిన్‌గా భాగ్యశ్రీ కనిపించనున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమా జూలై 10న విడుదల కాబోతుంది. ఈనేపథ్యంలో.. తాజాగా.. ప్రమోషన్స్‌లో భాగంగా భాగ్యశ్రీ తన బాల్యంలో జరిగిన చేదు అనుభవాలను గుర్తుచేసుకుని ఎమోషనల్ అయ్యారు. నైజీరియాలోని లాగోస్‌లో గడిపిన తన బాల్య జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన బాల్యమంతా నైజీరియాలోని లాగోస్ నగరంలోనే గడిపానని.. అక్కడి వాతావరణంలో పెరగడం వల్ల ఓ ప్రత్యేకమైన యాస అలవడిందని అన్నారు. అయితే, ఆ తర్వాత భారతదేశానికి వచ్చి పాఠశాలలో చేరినప్పుడు.. తన విభిన్నమైన యాస కారణంగా క్లాస్‌మేట్స్ నుండి తీవ్రమైన వేధింపులను ఎదుర్కోవాల్సి వచ్చిందని వెల్లడించారు. మిగతా పిల్లల కంటే భిన్నంగా మాట్లాడటంతో అందరూ తనను వింతగా చూసేవారని, స్కూల్లో ఎగతాళి చేస్తూ ఏడిపించేవారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వయసులో అది తనను ఎంతో మానసిక

## ఆ మూడు సినిమాల విషయంలో నేను పెద్ద తప్పు చేశాను

డిస్ట్రిబ్యూటర్‌గా కెరీర్‌ను ప్రారంభించి, నిర్మాతగా అంచెలంచెలుగా ఎదిగిన వారిలో దిల్ రాజు ఒకరు. 'దిల్' సినిమాతో ఆయన నిర్మాతగా కెరీర్‌ను ప్రారంభించారు. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కెరీర్ ప్రారంభంలో తాను చేసిన కొన్ని తప్పుల గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు. దిల్ రాజు మాట్లాడుతూ.. "నిర్మాతగా కెరీర్‌ను ప్రారంభించిన రోజుల్లో నిర్మించిన 'దిల్', 'ఆర్య', 'భద్ర' సినిమాల శాటిలైట్ హక్కులను ఎలాంటి కాలపరిమితి ఒప్పందం లేకుండానే విక్రయించాను. తర్వాత అలా చేయకూడదని నాకు అర్థమైంది. ఆ తప్పు తెలుసుకున్న తర్వాత 'బొమ్మరిల్లు' సినిమా నుంచి ప్రతి సినిమాకు 5 లేదా 10 సంవత్సరాల కాలపరిమితితోనే శాటిలైట్ హక్కుల ఒప్పందాలు చేసేవాడిని.
'దిల్' సినిమా శాటిలైట్ హక్కులకు రూ.35 లక్షలు, 'ఆర్య' సినిమాకు రూ.45 లక్షలు వచ్చాయి. కెరీర్ ప్రారంభంలో శాటిలైట్ హక్కుల విషయంలో నేను పెద్ద తప్పు చేశానని ఇప్పుడు అనిపిస్తోంది" అని దిల్ రాజు తెలిపారు. ఇక 'దిల్' సినిమాలో నితిన్ హీరోగా నటించగా, వి.వి. వినాయక్ దర్శకత్వం వహించారు. అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కిన 'ఆర్య'కు సుకుమార్ దర్శకత్వం వహించగా, రవితేజ హీరోగా రూపొందిన 'భద్ర' చిత్రానికి బోయపాటి శ్రీను దర్శకత్వం వహించారు. 'దిల్' చిత్రాన్ని మినహాయిస్తే, 'ఆర్య' మరియు 'భద్ర' సినిమాలతో సుకుమార్, బోయపాటి



## ఇండస్ట్రీలో నటీనటుల కంటే కూడా పాత్రలే చాలా గొప్పవి

బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ ఓ వైపు రాజకీయాల్లో రాణిస్తూనే సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. కంగనా నటించిన 'ఎమర్జెన్సీ' బాక్సాఫీసు వద్ద పెద్దగా హిట్ అందుకోలేకపోయింది. ఇటీవల కంగనా 'భారత్ భాగ్య విధాత'తో వచ్చిన ఆమె.. తన నటనతో అందరి ప్రశంసలు పొందుతున్నారు. ఇందులో ధైర్యవంతురాలైన నర్స్ పాత్రలో ఒదిగిపోయారు. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కంగనా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎప్పటినుంచో తనపై ఎంతోమంది ఎన్నో రకాలుగా విమర్శలు చేస్తూనే వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తాను రాజకీయాల్లోకి వచ్చి ఎంపీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ.. ఆ విమర్శలు మాత్రం తనను అస్సలు వదలడం లేదని పేర్కొన్నారు. హిందీ ఇండస్ట్రీలో దశాబ్ద కాలానికి పైగా సాగిన తన కెరీర్‌ను ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే.. నటిగా తన ఎదుగుదలకు మనసుకు హత్తుకునే బలమైన కథలే ముఖ్య కారణమని ఆమె వివరించారు. తన కెరీర్ మొదటి నుండి కూడా అలాంటి విభిన్నమైన కథలకే తాను ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ వచ్చానని చెప్పారు.
సినిమా ఇండస్ట్రీలో నటీనటుల కంటే కూడా వారు పోషించే పాత్రలే చాలా గొప్పవని తాను బలంగా నమ్ముతానని కంగనా స్పష్టం చేశారు. అయితే, అలాంటి గొప్ప పాత్రలు మన దగ్గరకు రావడానికి ఎంతో సహనం, ఓర్పు అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఇండస్ట్రీలో కొందరు స్టార్ హీరోలు చేసే రొటీన్, కమర్షియల్ సినిమాలకు 'నో' చెప్పడం నేర్చుకోవాలని హితవు పలికారు. ఈ క్రమంలో ఎంతో మందికి మనం టార్గెట్ అవ్వాల్సి వస్తుందని, ఒక్కోసారి ఇండస్ట్రీలో ఉండే కొందరు వ్యక్తులు మనకు దక్కాల్సిన సినిమాలను కూడా రాకుండా అడ్డుపడతారని సంచలన వ్యాఖ్యలు చేశారుఎన్ని అడ్డంకులు ఎదురైనప్పటికీ మన మనసుకు నచ్చని కథలను ఎప్పుడూ దూరంగానే పెట్టాలని కంగనా రనౌత్ సూచించారు. అలా రిస్క్ తీసుకుని నచ్చని సినిమాలను తిరస్కరించినప్పుడే, ఒక సాధారణ రెగ్యులర్ హీరోయిన్ల లిస్ట్‌లో కాకుండా మనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు దక్కుతుందని చెప్పారు. తాను కూడా ఇండస్ట్రీలో ఎన్నో అవమానాలు, అడ్డంకులు ఎదుర్కొన్నప్పటికీ.. తన కెరీర్‌ను అలాగే ఎంతో పట్టుదలతో బిల్డ్ చేసుకున్నానని, అందుకే ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానని కంగనా గర్వంగా చెప్పుకొచ్చారు.



## సల్మాన్ ఖాన్ గెలాక్సీ అపార్ట్‌మెంట్స్‌ను వదిలేస్తున్నారా?

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ (Salman Khan) ముంబయిలోని బాంద్రాలో కొత్తగా ఇంటిని నిర్మించుకునేందుకు అనుమతి పొందారు. దీంతో ఖాన్ కుటుంబం త్వరలో దానిలోకి మారనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే 1974 నుంచి ఆయన నివాసం ఉంటున్న గెలాక్సీ అపార్ట్‌మెంట్స్‌ను ఖాళీ చేస్తారా లేదా అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. బాంద్రాలోని చింబాయ్ ప్రాంతంలో ఈ కొత్త భవన నిర్మాణానికి పర్యావరణ అధికారులు జూన్ 16న అనుమతులు జారీ చేశారు. ఈ స్థలం సల్మాన్ తల్లి సల్మా ఖాన్ పేరు మీద ఉంది. ఇక్కడ శిథిలావస్థకు చేరిన పాత ఇంటిని కూల్చేసి.. ఆరు అంతస్తుల భవనం నిర్మించనున్నారు. నిర్మాణ సమయంలో చెట్లను నరకకూడదని అధికారులు షరతులు విధించారు.
సల్మాన్‌కు గెలాక్సీ అపార్ట్‌మెంట్స్‌తో విడదీయరాని అనుబంధం ఉంది. పండుగలకు, పుట్టినరోజుకు అక్కడి నుంచే ఆయన అభిమానులకు అభివాదం చేస్తుంటారు. అయితే, గతంలో ఆ అపార్ట్‌మెంట్‌పై లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. ఈ వరుస బెదిరింపుల నేపథ్యంలోనే సల్మాన్‌కు పోలీసులు భారీ భద్రతను కల్పించారు. ప్రస్తుతం ఆయన ఉండే అపార్ట్‌మెంట్ కంటే కొద్ది దూరంగానే ఈ కొత్త ఇల్లు నిర్మించనున్నారు. హీరోకు భద్రతాపరంగా అక్కడ మరింత సురక్షితంగా ఉంటుందని భావిస్తున్నారు. సల్మాన్ కుటుంబం కూడా అక్కడికి



## 'టాక్సిక్' చూశాక యష్ ఫ్యాన్స్ మైండ్ బ్లాక్ అవ్వడం ఖాయం..

కన్నడ రాకింగ్ స్టార్ యష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'టాక్సిక్' పలు వాయిదాల తర్వాత ఆగస్టు 26న విడుదలకు సిద్ధమైంది. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటించగా.. నయనతార, హుమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణి వసంత్ కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం. తెలుగు, కన్నడ, హిందీ, తమిళ, మలయాళ, ఇంగ్లీష్ భాషల్లో ఏకకాలంలో విడుదలవుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీ కోసం యష్ ఫ్యాన్స్‌తో పాటు నెటిజన్లు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కెజీఎఫ్ వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత వస్తున్న సినిమా కావడంతో అందరి కళ్లు 'టాక్సిక్'పై పడ్డాయి. ఈనేపథ్యంలో.. తాజాగా, ఓ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో హుమా ఖురేషి.. 'టాక్సిక్' యష్ ఫ్యాన్స్‌కు గొప్ప విందు కాబోతుందని అంచనాలను రెట్టింపు చేశారు. "ఈ సినిమాలో యశ్‌తో కలిసి వర్క్ చేసినప్పటి నుండి నేను ఆయనకు చాలా పెద్ద ఫ్యాన్ అయిపోయాను. అంతకుముందు ఆయన నాకు కేవలం ఒక మాస్ ఫాలోయింగ్ ఉన్న పెద్ద స్టార్‌గా మాత్రమే తెలుసు. కానీ, ఆయన వర్క్ చేసే విధానం, సినిమా పట్ల ఆయనకు ఉన్న కసి, యష్ ఆలోచనా విధానం దగ్గరి నుండి చూశాక నేను ఆయన నుండి ఎంతో నేర్చుకున్నాను" అంటూ యశ్‌పై ప్రశంసల కురిపించారు.
ప్రేక్షకులు థియేటర్లకు వచ్చినప్పుడు వారికి ఒక బెస్ట్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వడం కోసమే చిత్రబృందం మొత్తం పగలు రేయి కష్టపడుతోందని ఆమె చెప్పారు. సినిమా అవుట్‌పుట్ ఎలా వస్తుందనే దానిపై హుమా స్పందిస్తూ.. "నేను ఇటీవల ఈ సినిమాకు సంబంధించిన ఒక 8 నుండి 9 నిమిషాల చిన్న కట్ ఫుటేజ్ చూశాను. అది చూశాక నా మైండ్ బ్లాక్ అయింది. మేకర్స్ నిజంగా ఏదో ఒక అద్భుతాన్ని స్క్రీన్‌పై చూపించబోతున్నారని అర్థం అయింది. సినిమా ఎప్పుడు రిలీజ్ అయినా సరే, ప్రేక్షకులకు ఇది ఒక సినిమాటిక్ స్టోర్మ్‌లా తగలడం ఖాయం. యశ్ తన నటనతో ఇందులో నెక్స్ట్ లెవెల్‌కు వెళ్ళిపోయారు. ఆయన అభిమానులకు ఇది ఒక






## అప్పుడు చనిపోతానేమో అనిపించింది

ముంబయి బాంద్రాలోని తన నివాసంలో 2025 జనవరి 16న రాత్రి జరిగిన దాడి గురించి బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ (Saif Ali Khan) తొలిసారి మాట్లాడారు. దుండగుడు తన చిన్న కుమారుడు జేహ్‌పై దాడి చేశాడని.. ఆ ఘటన గురించి ఆలోచిస్తున్నప్పుడు ఇప్పటికీ ప్రాణం పోయేంత భయం వేస్తుందని తెలిపారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆ రాత్రి జరిగిన కొన్ని విషయాలను సైఫ్ పంచుకున్నారు.
''ఆరోజు రాత్రి అందరం పడుకున్నాం. కాసేపటికి ఆయా పరుగెత్తుకుంటూ వచ్చి ఎవరో కత్తితో జేహ్ గదిలోకి వచ్చి డబ్బు అడుగుతున్నారని చెప్పింది. వెంటనే ఆ గదిలోకి వెళ్లాను. దుండగుడు జేహ్‌ను పట్టుకున్నాడు. ఆ క్షణంలో నేను ఏమీ ఆలోచించలేదు. అతడిపై దాడి చేశాను. వాడు కత్తులతో విచక్షణారహితంగా నాపై దాడి చేశాడు. నా చుట్టూ అంతా రక్తమే ఉంది. ఇంతలో ఆయా వచ్చి ఆ దుండగుడిని గది నుంచి బయటకు తరిమింది. ఆ దాడిలో నాకు ఆరు కత్తి గాయాలు అయ్యాయి. అందులో ఒకటి వెన్నెముకకు దగ్గరగా తగిలింది. నా తెల్లటి కుర్తా పైజామా రక్తంతో తడిసిపోయింది. చనిపోతానేమో అనిపించింది'' అని సైఫ్ తెలిపారు.
దాడి చేసిన వ్యక్తిని క్షమిస్తారా..? అని అడగ్గా.. ''క్షమించాలని ఉంది. కానీ అతడు పెద్ద తప్పు చేశాడు. నన్ను చంపడానికి ప్రయత్నించాడు. అది మరిచిపోలేకపోతున్నా''అని సైఫ్ బదులిచ్చారు. ఈ ఘటన తర్వాత ముంబయి పోలీసులు బంగ్లాదేశ్‌కి చెందిన దుండగుడు మహ్మద్ షరీఫుల్ ఇస్లాంను అరెస్ట్ చేశారు.



## అవి ఐటమ్ సాంగ్‌లు కాదు... పార్టీ పాటలంతే...!

'అన్నివర్గాల ప్రేక్షకులు ఆస్వాదించే ప్రత్యేక గీతాలను ఎంచుకున్నప్పుడు వాటిని ఐటమ్ పాటలుగా చూడను.. నా వరకు అవి ప్రత్యేక డ్యాన్స్ నంబర్లే' అని అంటోంది కథానాయిక తమన్నా. వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకుల్ని అలరిస్తూనే.. ప్రత్యేక గీతాల్లో హుషారైన స్టెప్పులతో కుర్రకారుని ఉర్రూతలూగిస్తుంటుంది ఈ తార. ప్రస్తుతం హిందీ చిత్రసీమలో వరుస సినిమాలతో బిజీగా ఉంది. ప్రత్యేక గీతాల గురించి తమన్నా మాట్లాడుతూ ''కరీనా, కత్రినా ఓ పాటలో డ్యాన్స్ చేయడం ప్రేక్షకులకు గుర్తుండకపోవచ్చు. కానీ వాళ్లు చేసిన 'చమ్మక్ చల్లో...', 'షీలా కీ జవానీ...', 'కమ్లీ...' లాంటి పాటలు మాత్రం ఎప్పటికీ గుర్తుంటాయి. ఈ ప్రత్యేక గీతాల్లో నటీమణులు ప్రదర్శించిన హుందాతనంతో సహా. వీటిలో ఆ తారలందరూ తమను తాము ఆస్వాదిస్తూ ఆడిపాడారు. వయసుతో సంబంధం లేకుండా అందరూ ఇలాంటి పాటలకి డ్యాన్స్ చేస్తారు. నా వరకు ఇవి పార్టీ డ్యాన్స్ పాటలంతే. వీటిని ఒక ఐటమ్ సాంగ్‌లా పిలిచేందుకు ఇష్టపడను. ఎందుకంటే ఇవి చివరి వరకు పార్టీ పాటలుగానే ఉంటాయని భావిస్తున్నాను'' అని చెప్పింది.



## ఆ తిరస్కారంతోనే 'కల్కి'లో బుజ్జి పాత్ర

ప్రపంచ సినీప్రియుల్ని అలరించిన చిత్రం 'కల్కి 2898ఏడీ'. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం విడుదలై నేటితో రెండేళ్లు పూర్తయింది. ఇందులో తన గొంతుతో బుజ్జి పాత్రకు ప్రాణం పోసి ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది నాయిక కీర్తి సురేశ్. ఈ నేపథ్యంలోనే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. "నాగ్‌అశ్విన్ ఈ సినిమాలో బుజ్జి కాకుండా మరో పాత్రను చేయమని ఆఫర్ చేశారు. కానీ దాని పట్ల నాకెందుకో అంత నమ్మకం కలగలేదు. కానీ ఆ తర్వాత రోజు ఆయన నన్ను మరో అద్భుతమైన పాత్ర ఉంది.. కనీసం అదైనా చేస్తావా? అని అడిగారు. తన సినిమాలో కచ్చితంగా ఏదో ఒక విధంగా భాగమవుతానని నాకు తెలుసు. నిజానికి.. మొదటి పాత్రను తిరస్కరించినందుకు సంతోషంగా ఉంది. దానివల్లే బుజ్జి పాత్రను చేయగలిగాను. దీనికి కేవలం నా స్వరం మాత్రమే అందిస్తే చాలని చెప్పారు నాగ్ అశ్విన్. అప్పుడు నాకు సరిగ్గా అర్థం కాలేదు. అందుకే షూటింగ్‌లో నేను పాల్గొనాల్సిన అవసరం లేదా? అని అడిగాను. "అవసరం లేదు..నాకు కేవలం మీ గొంతు మాత్రమే కావాలి" అని చెప్పారు. ఇదేదో కొత్తగా ఉందని వెంటనే ఓకే అన్నాన"ని చెప్పుకొచ్చింది కీర్తి.



This newspaper/periodical is published by BATHULA KUMAR RAJA from PLOT 620, ROAD NO. 34, SURVEY OF INDIA AYYAPPA SOCIETY, CHANDA NAIK NAGAR, MADHAPUR, RANGAREDDY, TELANGANA - 500201. on behalf of BATHULA KUMAR RAJA, edited by BATHULA KUMAR RAJA and printed by NAGAVARAM SREENIVAS RAO at GARUDA PRINTERS, at H.NO.2-86/1, PLOT NO 26-SP, SY NO 420, SAGAR HIGH WAY, RAGANNAGUDA VILLEGE, ABDULLAPUR MANDAL, RANGAREDDY, TELANGANA - 502510.